


ప్రభాత సూర్య
PRABHATA SURYA
తెలుగు దిన పత్రిక
www.suryaa.news

హైదరాబాద్
25-3-2026
వెల: రూ.5/-
పేజీలు: 8
సంపుటి: 01
సంచిక: 204

PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD



# మతం మారితే ఎస్సీ హక్కులు కోల్పోతారు

### క్రిష్టియానిటిలో కుల వ్యవస్థ లేదు

క్రిష్టియన్ మతం స్వీకరిస్తే ఎస్సీ,ఎస్టీ హక్కులు ఉండవు

హిందువుల,సిక్కు, బౌద్ధ మత్‌స్థులకే కుల హక్కులు

ఎపి హైకోర్టు తీర్పును సమర్థించిన సుప్రీం కోర్టు

**హైదరాబాద్, ప్రభాత సూర్య:** మతమార్పిడికి సంబంధించి సుప్రీంకోర్టు కీలక తీర్పు వెలువరించింది. మతం మారిన ఎస్సీలకు ఆ హోదా ఉండదని స్పష్టం చేసింది. క్రిష్టియన్‌లోకి

2లో



# దివ్యాంగులను మోసం చేసిన కాంగ్రెస్

**వారికి ఆరువేల పెన్షన్ హామీ ఏమయ్యింది**

**దివ్యాంగులకు మద్దతుగా నేడు ఇందిరాపార్క్ వద్ద ధర్నా**

8లో

# ఇవి వాహనాలపై 20శాతం డిస్కౌంట్

పెద్ద ఎత్తున ఇవి ఛార్జింగ్ సెంటర్లు ఏర్పాటు

ముందుకు వచ్చిన మహింద్రా తదితర కంపెనీలు

రవాణామంత్రిపొన్నంప్రభాకర్



**హైదరాబాద్, ప్రభాత సూర్య:** హైదరాబాద్ నగరంలో వాతావరణ కాలుష్యాన్ని నివారించేందుకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం చర్యలు చేపట్టిందని తెలంగాణ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. అందుకోసం ఎలక్ట్రిక్ వాహనాలు (ఈవీ) తీసుకువస్తున్నట్లు తెలిపారు.



# జీవన్‌రెడ్డితో ఫలించని పిసిసి చీఫ్ దౌత్యం

- పార్టీ వీడొద్దని కోరిన మహేశ్ గౌడ్
- నిర్ణయం ఎవరి చేతుల్లోనూ లేదన్న జీవన్ రెడ్డి
- తనను పార్టీలో కావాలనే దూరం పెట్టారన్న ఆవేదన
- నేడు పార్టీ కార్యకర్తలతో భేటీకి పిలుపు

జగిత్యాల,మార్చి24(ఆర్‌ఎన్‌ఎ): తన పదేళ్ల ఒంటరి పోరును పార్టీ అధిష్ఠానం చిన్నచూపు చూసిందని మాజీ మంత్రి టి.జీవన్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. తనకు పీసీసీ చీఫ్ పదవి రాకున్నా.. పార్టీ అధికారంలోకి వచ్చినందుకు సంతోషపడ్డానన్నారు. మంగళవారం జగిత్యాలలోని తన నివాసానికి పార్టీ అధిష్ఠానం పంపిన దూతలతో

8లో

# దక్షిణాది రాష్ట్రాలు సేఫ్!

### దేశవ్యాప్తంగా ఒకే మాదిరిగా పునర్విభజన

జనాభా ప్రాతిపదికన లేనట్టే ..ఊపిరి పీల్చుకున్న సౌత్ స్టేట్స్

**ప్రభాత సూర్య సెంట్రల్ డెస్క్:** దేశవ్యాప్తంగా ఇప్పుడు నియోజకవర్గాల పునర్విభజన పై పెద్ద ఎత్తున చర్చ నడుస్తోంది. పునర్విభజన ప్రక్రియను కేంద్ర ప్రభుత్వం మొదలుపెట్టినట్లు తెలుస్తోంది. ఎన్డీఏ సమావేశంలో దీనిపై స్పష్టతనిచ్చారు బిజెపి పెద్దలు. ఇప్పుడు ఉన్న అసెంబ్లీతో పాటు పార్లమెంట్ స్థానాలను 50% పెంచాలని నిర్ణయం తీసుకున్నారు. అయితే దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాలను ఒకే ప్రాతిపదికగా తీసుకొని నియోజకవర్గాల పెంపు ఉంటుందని తాజాగా తెలుస్తోంది. ఈ నిర్ణయంతో దక్షిణాది రాష్ట్రాలు ఊపిరి పీల్చుకున్నాయి. గతంలో జనాభా ప్రాతిపదికన నియోజకవర్గాల పునర్విభజన చేపడుతామని కేంద్ర ప్రభుత్వం లికులు ఇచ్చింది. దీంతో దక్షిణాది రాష్ట్రాల ప్రజాప్రతినిధులు దీనిని వ్యతిరేకించారు.

2లో






# సీఎం రేవంత్‌తో రాజీ?!

మంత్రి పదవి కోసం సరికొత్త వ్యూహం

అసెంబ్లీలో ముఖ్యమంత్రితో ఏకాంత భేటీ

తెలంగాణ పొలిటికల్ సర్కిల్లో సరికొత్త చర్చ



భద్రాద్రిలో కళ్యాణోత్సవానికి

# భారీగా ఏర్పాట్లు

27న కళ్యాణం, 28న పట్టాభిషేక మహోత్సవాలు

# క్షయవ్యాధిపట్ల ప్రజలు అప్రమత్తం అవసరం

వ్యాధి లక్షణాలు గుర్తించి చికిత్స తీసుకోండి

ప్రభుత్వం ఉచితంగా వైద్యం అందిస్తోంది

నాపా ప్రతినిధుల అవేర్‌నెస్ కార్యక్రమం అభినందనీయం

వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ



**హైదరాబాద్, ప్రభాత సూర్య:** క్షయవ్యాధిపట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వైద్యారోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ హెచ్చరించారు. ఇది సమాజానికి పట్టిన చీడ అన్నారు. కేం÷-దర రాష్ట్ర ప్రభుత్వాలు క్షయవ్యాధి న ఇవారణకు అనేక చర్యలు తీసుకుంటున్నా..మళ్లీ ఇది విజృంభించడం ఆందోళన కలిగిస్తోందని అన్నారు. క్షయ లక్షణాలు ఉన్నవారు వెంటనే వైద్య పరీక్షలు చేయించుకోవాలన్నారు. ప్రభుత్వం ఉచిత వైద్యం అందిస్తోందని అన్నారు. అంతర్జాతీయ క్షయ దినోత్సవాన్ని పురస్కరించుకుని మంత్రి మాట్లాడారు. అనుమానం ఉన్న ప్రతి ఒక్కరూ పరీక్షలు చేయించుకోవాలన్నారు. లేకుంటే ఒకరి నుంచి మరొకరికి ఇది వ్యాప్తి చెంది

2లో

# బడ్జెట్‌ను కూడా జీర్ణించుకోలేని బిఆర్ఎస్

ఏం తప్పు చేశామని అంతలా విమర్శలు

విద్యార్థులకు అల్పాహారం ఇవ్వడం తప్పా

మహిళలను కోటీశ్వరులను చేయాలనుకోవడం తప్పా

బీమా పథకంలో ఆదుకోవాలనుకోవడం సరికాదా

బడ్జెట్ ప్రతులు చించి ఎందుకు పారిపోయారు

గతంలో అసెంబ్లీలో మాట్లాడే పరిస్థితి ఉండేదా

బడ్జెట్‌పై చర్చకు సమాధానంలో బిఆర్ఎస్‌పై భట్టి చురకలు

2లో



**హైదరాబాద్, ప్రభాత సూర్య:** బడ్జెట్‌లో మేం ఏం తప్పు చేశామని బీఆర్ఎస్ ప్రశ్నిస్తోందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. విద్యార్థులకు ఉదయం అల్పాహారం ఇవ్వడాన్ని కూడా ఓర్వలేకపోతే ఎలా? అని ప్రశ్నించారు. బడ్జెట్‌పై చర్చ సందర్భంగా శాసనసభలో ఆయన మాట్లాడుతూ.. కుటుంబాలకు బీమా సౌకర్యం కల్పించడం నేరమా అని నిలదీశారు.

అమరావతిలో మరోమారు

# అగ్నిప్రమాదం

**వరుస ప్రమాదాలపై చంద్రబాబు అనుమానం**

**దర్యాప్తు చేసి నిగ్గు తేల్చాలని ఆదేశం**



# దివ్యాంగులను మోసం చేసిన కాంగ్రెస్

హైదరాబాద్,మార్చి24(ఆర్ఎన్ఎ): దాదాపు ఆరున్నర, 7 లక్షల మంది దివ్యాంగులకు కాంగ్రెస్ పార్టీ చాలా వాగ్దానాలు ఇచ్చింది. 100 రోజుల్లోనే 6 వేల పెన్షన్ అని చెప్పింది. రూ.6 వేల పెన్షన్ ఇంకా ఎందుకివ్వడం లేదని ప్రభుత్వాన్ని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రశ్నించారు. కేటీఆర్ దివ్యాంగులతో కలిసి మీడియాతో మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ ఆర్టీసీలో ఉచిత ప్రయాణం కల్పిస్తామని హామీనిచ్చింది. బ్యాక్ లాగ్ పోస్టుల విషయంలో, చదువుల విషయంలో కానీ చాలా చాలా వాగ్దానాలు వారి అభయహస్తం మేనిఫెస్టోలో చాలా వివరంగా ఇచ్చారు. అవన్నీ కూడా మా సోదరుల దగ్గర చాలా వివరంగా వారి ఫోన్లలో, వారి మనసుల్లో ముద్రించుకొని పోయి ఉన్నాయి. తెల్లారి లేస్తే శారీరకంగా అవస్థలు పడే దివ్యాంగులు కోరుతున్నది ప్రత్యేకంగా కొత్తగా ఏం లేదన్నారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలు నిలబెట్టుకోవాలి. కాంగ్రెస్ పార్టీగా ఇచ్చిన హామీలు వెంటనే అమలు చేయాలని వారు ఇవాళ అసెంబ్లీలోకి రావాలని ప్రయత్నం చేశారు. నేనడిగాను అసెంబ్లీలో లోపలికి రానీయండి.. మా లెసిస్లేచర్ పార్టీ ఆఫీస్‌లో కలుద్దాం. వారు బయట రోడ్డు మీద కలవటం కరెక్టు కాదు. కానీ వీళ్లంతా వస్తే మాకేదో ఇబ్బంది అయితది. వాళ్లను వద్దు అని చెప్పి పాసులు కూడా ఇయ్యకుండా సతాయిస్తే వారిని నడిరోడ్డుమీద కలవాల్సిన దుస్థితి ఈ రాష్ట్రంలో నెలకొందని కేటీఆర్ మండిపడ్డారు. దివ్యాంగుల గురించి కళ్లబొల్లి కబుర్లు చెప్పి ఓట్లు పొంది గద్దెనెక్కిన కాంగ్రెస్ పార్టీని మేం ఈ బ్జడెట్ సెషన్‌లో అడుగుతాం.. నిలదీస్తాం. రూ.6 వేల పెన్షన్ ఇంకా ఎందుకివ్వడం లేదు. పక్క రాష్ట్రంలో రూ.6 వేల పెన్సన్ ఇస్తున్నరు. మీరు గద్దెనెక్కిన తర్వాత మూడో బ్జడెట్ ఇది 60 శాతం సమయం అయిపోయిన తర్వాత కూడా ఎందుకు ఇంకా డబ్బులు కేటాయించడం లేదు. నిలదీస్తాం. దీంతోపాటు దివ్యాంగులకు గతంలో మేం డబుల్ బెడ్‌రూం ఇండ్లు ఇచ్చి ఆదుకునే ప్రయత్నం చేసినం. ప్రతీ దాంట్లో కోటా పెట్టి వారిని ఆదుకునే ప్రయత్నం చేశాం. భవిష్యత్‌లో ఇంకా ఎక్కువ చేస్తాం. కానీ ఈ ప్రభుత్వం దివ్యాంగ సోదరసోదరీమణులకు ఇచ్చిన హామీలు అమలు చేసేదాకా వదిలిపెట్టమని కేటీఆర్ హెచ్చరించారు. నేడు ఇందిరాపార్క్ దగ్గర వాళ్లు రిలే నిరాహార దీక్షకు పిలుపునిచ్చారు దానికి కూడా మా మద్దతు ఉంటుంది. పార్టీ నాయకులం కూడా హాజరవుతాం.

# మతం మారితే ఎస్సీ హక్కులు కోల్పోతారు

(మొదటి పేజీ తరువాయి)

మారిన వారికి ఎస్సీ కింద లభించే వెసలుబాటు ఉండదని తేల్చింది. మతం మారితన తరవాత అట్రాసిటీ చట్టం కింద కేసులపై సుప్రీంకోర్టు కీలక ఉత్తర్వులు జారీ చేసింది. క్రైస్తవంలోకి మారిన వారు ఎస్సీ హక్కులు పొందలేరని స్పష్టం చేసింది. హిందువులు, బౌద్ధులు, సిక్కులు మాత్రమే ఆ హక్కులు పొందుతారని పేర్కొంది. ఈ వ్యవహారంలో ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ఇచ్చిన తీర్పును సుప్రీంకోర్టు సమర్థించింది. ఏపీ హైకోర్టు ఇచ్చిన తీర్పును సవాల్ చేస్తూ చింతాడ ఆనంద్ అనే వ్యక్తి దాఖలు చేసిన పిటిషన్‌పై అత్యున్నత న్యాయస్థానం విచారణ చేపట్టి.. మంగలశారం తుది ఉత్తర్వులు జారీ చేసింది. బాపట్ల జిల్లా పిట్టలవానిపాలెంలో పాస్టర్ చింతాడ ఆనంద్ ఎటువంటి అనుమతులు లేకుండా చర్చి నిర్వహించడంపై అక్కల రామిరెడ్డితో పాటు స్థానికులు అభ్యంతరం తెలిపారు. వారిపై అట్రాసిటీ నిరోధక చట్టం కింద ఆనంద్ కేసు పెట్టారు. ఆ కేసును కొట్టివేయాలంటూ రామిరెడ్డి, స్థానికులు ఏపీ హైకోర్టును ఆశ్రయించారు. చింతాడ ఆనంద్ పాస్టర్‌గా పనిచేస్తుండటంతో క్రైస్తవుడవుతారని.. రాజ్యాంగం ప్రకారం షెడ్యూలు కులాలకు సంబంధం ఉండదని రామిరెడ్డి తరపు న్యాయవాదులు వాదనలు వినిపించారు. పుట్టుకతో హిందువు అయినా.. క్రైస్తవం స్వీకరించడంతో ఆనంద్ షెడ్యూల్ కులానికి చెందరని కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. అట్రాసిటీ చట్టంలోని సెక్షన్లు ఆయనకు వర్తించవని, ఫిర్యాదు చట్ట వ్యతిరేకమని.. తమపై పెట్టిన కేసుకు విచారణార్హత లేదని వాదించారు. రామిరెడ్డి తరపు న్యాయవాదుల వాదనలను హైకోర్టు పరిగణనలోకి తీసుకుంది. క్రైస్తవ మతంలో కులవ్యవస్థ లేదని పేర్కొంది. హిందూ, సిక్కు, బౌద్ధ మతాలకు చెందిన వారికే ఎస్సీ హక్కులు పొందే అర్హత ఉంటుందని స్పష్టం చేసింది. ఈ తీర్పును సవాల్ చేస్తూ ఆనంద్ సుప్రీంకోర్టును ఆశ్రయించారు. దీనిపై సుప్రీంకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ పీకే మిశ్రా, జస్టిస్ అంజరియా ధర్మాసనం విచారణ చేపట్టింది. ఈ సందర్భంగా ఏపీ హైకోర్టు తీర్పును సమర్థించింది. హిందూ, బౌద్ధ, సిక్కు మతాల్లోని వారు మాత్రమే ఎస్సీ హోదాకు అర్హులని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. అలా కాకుండా మతం మారితే ఎస్సీ హోదా రద్దవుతుందని తేల్చి చెప్పింది. క్రైస్తవ మతంలోకి మారి పాస్టర్‌గా పని చేస్తున్న వ్యక్తి ఎస్సీ, ఎస్టీ చట్టం కింద రక్షణ పొందలేరని స్పష్టం చేసింది. పాస్టర్ ఆనంద్ దశాబ్దానికి పైగా క్రైస్తవంలో ఉన్నారని.. తిరిగి మారలేదని నిరూపణ అయిందని ధర్మాసనం పేర్కొంది.

# భద్రాద్రిలో కళ్యాణోత్సవానికి భారీగా ఏర్పాట్లు

**భద్రాచలం, ప్రభాత సూర్య :** భద్రగిరిలో శ్రీరామనవమి వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహించేం దుకు చురుకుగా ఏర్పాట్లు సాగుతున్నాయి. ఈ మేరకు జిల్లా యంత్రాంగం నిమగ్నమయ్యింది. ఉత్సవాలను విజయవంతంగా నిర్వహించాలని ప్రభుత్వం కూడా ఆదేశించింది. గవర్నర్, సిఎంలకు కూడా ఇప్పటికే ఆహ్వానాలు అందచేశారు. 27న జరిగే సీతారాముల కల్యాణం, 28న జరిగే మహా పట్టాభిషేకం కార్యక్రమాలను ఎలాంటి లోటుపాట్లు, అవాంఛనీయ సంఘటనలకు తావివ్వకుండా పూర్తిచేయాలని రాష్ట్ర దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజ రామయ్యర్ అధికారులను ఆదేశించారు. దేవాదాయ శాఖ డైరెక్టర్ హనుమంతరావుతో కలిసి ఆమె హైదరాబాద్ నుంచి వీడియోకాన్ఫరెన్స్ నిర్వంహించారు. ఈ వీసీకి భద్రాచలం సబ్‌కలెక్టర్ కార్యాలయం నుంచి కలెక్టర్ అంకిత్, సబ్‌కలెక్టర్ మృణాల్ శ్రేష్ట హాజరయ్యారు. ఈ సందర్భంగా శైలజారామయ్యర్ మాట్లాడుతూ ఆలయ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించి తగిన కార్యాచరణతో పని చేయాలన్నారు. ఇక నవమి రోజున 27న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి భద్రాద్రి రానున్నారని, అదేరోజు ఆయన చేతుల మీదుగా ఆలయాభివృద్ధి పనులకు భూమి పూజ కార్యక్రమం ఉంటుందని.. ఇందుకు సంబంధించిన ఏర్పాట్లతో పాటు శిలాఫలం ఏర్పాటు పనులు పూర్తి చేయాలన్నారు. ఇక పోలీసు బందోబస్తు, ట్రాఫిక్ , తదిత భద్రత ఏర్పాట్లు చేయాలన్నారు. మిథిలా స్టేడియంలో ప్రజాప్రతినిధులు, వీవీఐపీలు, వీఐపీలతో పాటు రామయ్య దర్శనానికి వచ్చే సాధారణ భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ఏర్పాట్లు చేయాలన్నారు.

శిఇప3.తూణభద్రాచలంలో మిథిలా స్టేడియంలో జరుగుతున్న శ్రీరామనవమి ఏర్పాట్లను కలెక్టర్ అంకిత్ సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా స్టేడియంలో విధులు నిర్వహించే సెక్టార్ అధికారులకు ఆయన పలు సూచనలు చేశారు. 26న ఉదయం 9గంటల వరకు సబ్‌కలెక్టరు కార్యాలయంలో రిపోర్టు చేయాలని ఆదేశించారు. సక్రమంగా విధులు నిర్వహించాలని, భక్తులకు అసౌకర్యం కలగకుండా జాగ్రత్తలు వహించాలన్నారు. వీవీఐపీ, వీఐపీలకు బస చేసే అతిథి గృహాలకు నియమితులైన సెక్టారల్ అధికారులు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని, చిన్న పిల్లలు, మహిళలు, సీనియర్ సిటిజన్లు, అనారోగ్యంతో ఉన్న వారి పట్ల ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. వీఐపీల వెంట వచ్చే సిబ్బంది ఎవరైనా గొడవలకు దిగితే పోలీసు సహకారం తీసుకొని సర్దుబాటు చేయాలని, దేవుడి దగ్గర అందరూ సమానమే అన్నారు. ఈ కార్యక్రమాల్లో జాయింట్ కలెక్టర్ వేణుగోపాల్, ఐటీడీఏ పీవో బి.రాహుల్, ఎస్పీ రోహిత్‌రాజు, సబ్‌కలెక్టర్ మృణాల్‌శ్రేష్ట, శిక్షణ కలెక్టర్ సౌరభ్ శర్మ, ఏఎస్పీ విక్రాంత్‌కుమార్‌సింగ్, డీఆర్‌డీవో విద్యాచందన, తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రేవంత్‌తో రాజీ?!

**, ప్రభాత సూర్య : తెలంగాణ బ్యూరో :** సీఎం రేవంత్ రెడ్డితో కోమటిరెడ్డి గోపాల్ రెడ్డి రాజీ కుదుర్చుకున్నారా? ఇద్దరి మధ్య వివాదాలు సమసి పోయాయా? పరస్పరం సహకరించేందుకు ఒప్పందం కుదుర్చుకున్నారా? రాజగోపాల్ రెడ్డికి విస్తరణలో మంత్రి పదవి ఖాయమా? అంటే అవుననే సమాధానం వినిపిస్తోంది. ఎప్పుడు రేవంత్ రెడ్డి తో విభేదించే రాజగోపాల్ రెడ్డి ఆయనతోనే ఏకాంత భేటీ జరపడం ఇప్పుడు పొలిటికల్ వర్గాల్లో సరికొత్త చర్చకు దారితీసింది. సీఎం రేవంత్ రెడ్డి తో రాజగోపాల్ రెడ్డి రాజీ కుదుర్చుకున్నట్లుగా ప్రచారం నడుస్తోంది. మంత్రి పదవి విషయంలో గతంలో తాను చాలా విమర్శలు చేసి ఉండడంతో.. అవి తనకు మైనస్ కాకుండా ఉండేలా రాజు చేసుకునేందుకు రాజగోపాల్ ప్రయత్నిస్తున్నట్టుగా కాంగ్రెస్ వర్గాలు భావిస్తున్నాయి.

**ఆది నుంచి రేవంత్ పై వ్యతిరేకత..**

రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీలో చేరికను ఆది నుంచి రాజగోపాల్ రెడ్డి వ్యతిరేకించేవారు. రేవంత్ కాంగ్రెస్ పార్టీలో చేరిన తర్వాత వారి మధ్య సంబంధాలు కూడా అంతంతమాత్రంగానే ఉండేవి. రేవంత్ రెడ్డి టీపీసీసీ అధ్యక్షుడిగా ఉన్న సమయంలో రాజగోపాల్ రెడ్డి ఆయనపై తీవ్రస్థాయిలో విరుచుకుపడేవారు. రేవంత్ నాయకత్వాన్ని ప్రశ్నిస్తూ ఆయన పాల్గొన్న అధికారిక కార్యక్రమాలకు దూరంగా ఉండేవారు. ఒక్క దశలో అయితే రేవంత్ రెడ్డిని లక్ష్యంగా చేసుకొని వ్యక్తిగత ఆరోపణలు కూడా చేసేవారు. కాంగ్రెస్ పార్టీ నాయకత్వంతో విభేదించిన రాజగోపాల్ రెడ్డి తర్వాత బిజెపిలోకి వెళ్లారు. కాంగ్రెస్ గెలిచే ఛాన్స్ కనిపించడంతో మళ్లీ అదే పార్టీలోకి వచ్చారు. అటు తర్వాత కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక మంత్రి పదవి కోసం గొడవ పెట్టుకున్నారు. అప్పటినుంచి సీఎం రేవంత్ రెడ్డితో విభేదిస్తూనే వచ్చారు.

**ఎన్నో రకాల ప్రయత్నాలు..**

సీఎం రేవంత్ రెడ్డి విషయంలో కాంగ్రెస్ పార్టీని హెచ్చరిస్తూ వచ్చిన సందర్భాలు కూడా ఉన్నాయి. ప్రభుత్వాన్ని మార్చేస్తానని.. సీఎం అవుతానని కూడా ప్రకటనలు చేశారు. ఆ ప్రయత్నాల్లో భాగంగానే కాంగ్రెస్ ఎమ్మెల్యేలతో రహస్యంగా సమావేశం అయ్యారన్న ప్రచారం కూడా జరిగింది. పార్టీ కోసం కష్టపడిన సీనియర్లను కాదని.. ఇతర పార్టీల నుంచి వచ్చిన వారికి ప్రాధాన్యం ఇస్తున్నారని ఆయన బహిరంగ విమర్శలు చేస్తూ వచ్చారు. పాలనాపరంగా కూడా ఆరోపణలు చేశారు. అయితే రాజగోపాల్ రెడ్డి విషయంలో రేవంత్ రెడ్డి కూడా తేలిగ్గా తీసుకునేవారు. ఇప్పుడు కాంగ్రెస్ పార్టీలో రేవంత్ పరపతి పెరగడంతో రాజగోపాల్ రెడ్డి పునరాలోచనలో పడ్డారు.

**విస్తరణ నేపథ్యంలోనే..**

తెలంగాణ మంత్రివర్గ విస్తరణ ఉంటుందన్న వార్తలు వస్తున్నాయి. ఒకరిద్దరు మంత్రులను మార్చి కొత్త వారిని తీసుకుంటున్నారు అన్న ప్రచారం కూడా ఉంది. ఇప్పటికే మంత్రివర్గంలో రాజగోపాల్ రెడ్డి సోదరుడు కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఉన్నారు. ఆయన మార్పు ఉంటుందన్న ప్రచారం కూడా ఉంది. ఒకవేళ ఆయనను తొలగిస్తే ఆ స్థానంలో సోదరుడు రాజగోపాల్ రెడ్డిని మంత్రివర్గంలోకి తీసుకుంటారని తెలుస్తోంది. ఈ నేపథ్యంలోనే తన ప్రయత్నాలను ముమ్మరం చేశారు రాజగోపాల్ రెడ్డి. కానీ గతంలో రేవంత్ విషయంలో చాలా రకాల వ్యాఖ్యలు చేశారు రాజగోపాల్ రెడ్డి. అవి ఇబ్బందికరంగా మారకుండా ఉండాలని ఇప్పుడు సీఎంతో రాజీ కుదుర్చుకున్నట్లు తెలంగాణ పొలిటికల్ సర్కిల్ చర్చ నడుస్తోంది.

# అమరావతిలో మరోమారు అగ్నిప్రమాదం

**అమరావతి, ప్రభాత సూర్య :** రాజధాని అమరావతిలో మరోసారి భారీ అగ్నిప్రమాదం జరిగింది. సోమవారం రాత్రి రాయపూడి సమీపంలో ప్రిన్సిపల్ సెక్రటరీల భవనాల వద్ద నిర్మాణ ప్రాంగణంలో చోటు చేసుకుంది. కాంట్రాక్టు సంస్థ మేఘా కంపెనీకి చెందిన ప్లాస్టిక్ పైపుల వద్ద అకస్మాత్తుగా నిప్పులు చెలరేగాయి. దీంతో భారీగా మంటలు ఎగిసిపడటంతో ఆ ప్రాంతమంతా దట్టమైన పొగ అలుముకుంది. సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే ప్రమాద స్థలికి చేరుకుని సహాయక చర్యలను సమీక్షించారు. ప్రమాదానికి గల కారణాలు తెలియాల్సి ఉంది. కాగా అమరావతిలో ఇటీవల కూడా భారీ అగ్నిప్రమాదం చోటు చేసుకుంది. ఈ నెల 11న ఎల్ అండ్ టీకి చెందిన ప్లాస్టిక్ పైపులు తగలబడటంతో కోట్లాది రూపాయల నష్టం జరిగింది. రాజధాని అమరావతిలోని ప్రాంతం రాయపూడిలో జరిగిన అగ్ని ప్రమాద ఘటనపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సచివాలయంలో మంగళవారం సమీక్ష చేశారు. రాయపూడిలో హెచ్‌వోడీ టవర్ల నిర్మాణం వద్ద మెగా సంస్థకు చెందిన ప్లాస్టిక్ పైపులు రాత్రి దగ్ధమైన ఘటనపై ప్రాథమిక సమాచారాన్ని ముఖ్యమంత్రికి అధికారులు వివరించారు. రాజధాని ప్రాంతంలో తరుచూ అగ్రిప్రమాదాలు జరగడంపై సీఎం అనుమానాలు వ్యక్తం చేశారు. ప్రమాదమా, కుట్రకోణం ఉందా అనే విషయంలో సమగ్ర విచారణ జరపాలని అధికారులకు సీఎం ఆదేశాలు జారీ చేశారు. ఇప్పటికే మూడు ఘటనల్లో వివిధ కాంట్రాక్టు సంస్థలకు చెందిన నిర్మాణ సామాగ్రి దగ్ధమైందని తెలిపారు. రాజధాని అమరావతిలోని రాయపూడి వద్ద నూతనంగా నిర్మిస్తున్న అఖిల భారత సర్వీస్ అధికారుల టవర్ల సమీపంలో పైపులు కాలిపోయాయి. ఇది ప్రమాదమా...?, కుట్రకోణమా అనే దానిపై అనుమానాలు వ్యక్తమయ్యాయి. ఇటీవల వెలగపూడి సమీపంలో సీడ్ యాక్సిస్ రోడ్ వద్ద కొందరు ఉద్దేశపూర్వకంగా పైపులకు నిప్పు పెట్టినట్లు అనుమానాలు వ్యక్తం అయ్యాయి. అలాగే మెగా సంస్థకు చెందిన పైపులకు కొందరు ఉద్దేశపూర్వకంగా నిప్పు పెట్టారా అనే కోణంలోనూ పోలీసులు విచారణ చేపట్టారు.

# బడ్జెట్‌ను కూడా జీర్ణించుకోలేని బిఆర్ఎస్

కుటుంబంలో పెద్ద మరణిస్తే.. ఆ కుటుంబ పరిస్థితి తలకిందులైపోతుంది. అలాంటి కుటుంబాలకు ఆర్థిక సమస్యలు ఉండకూడదని బీమా కల్పించాం. సంక్షేమ పథకాల గురించి చెబుతుంటే.. వినడానికి బీఆర్ఎస్‌కు సమయం లేదా? క్యాష్‌లెస్ హెల్త్ కార్డులు కావాలని ఉద్యోగులు పదేళ్ల నుంచి అడుగుతూనే ఉన్నారు. గతంలో వారు మాట్లాడేందుకు కూడా భయపడే పరిస్థితి కల్పించారు. గతంలో నేను ప్రతిపక్ష నేతగా ఉన్నప్పుడు మాట్లాడేందుకు అవకాశం ఇవ్వలేదు. డిప్యూటీ సీఎం హోదాలో బడ్జెట్ ప్రవేశ పెడితే.. బడ్జెట్ పత్రాలు చించి సభ నుంచి వెళ్లిపోయారు. బీఆర్ఎస్ సభ్యులు చెప్పిందే మేం వినాలి.. వినకపోతే మేం వెళ్లిపోతామంటున్నారు. ప్రజల జీవితాల్లో మార్పు తీసుకురావడమే లక్ష్యంగా పని చేస్తున్నాం. ప్రజలు ఎన్నుకున్న ప్రభుత్వాన్ని చులకనగా చూడకండి అంటూ భట్టి చురకలంటించారు. రైతు భరోసా పథకాన్ని బీఆర్ఎస్ ఎన్నికల స్కీమ్‌గా మార్చుకుంది. 2018లో ప్రజలు ఓట్లేసేందుకు క్యూలైన్‌లో ఉండగా.. రైతు భరోసా నిధులు జమచేశారు. మేం ఎప్పుడూ ఎన్నికల కోసం రైతు భరోసా నిధులు జమచేయలేదు. రైతులు పండించిన ధాన్యానికి క్వింటాకు రూ.500 అదనపు బోనస్ ఇస్తున్నాం. రైతులకు ఉచిత కరెంట్ పథకం పేటెంట్ హక్కు మాదే. వ్యవసాయాన్ని పండగలా చేసిందే కాంగ్రెస్. మా ప్రభుత్వం రాగానే రైతులకు ఒకేసారి రుణమాఫీ చేసింది. మహిళలు ఆర్థికంగా, రాజకీయంగా ఎదగకూడదన్నదే బీఆర్ఎస్ ఆలోచన అంటూ దుయ్యబట్టారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలన్నదే మా లక్ష్యం అని భట్టి విక్రమార్క అన్నారు. ఈ క్రమంలో భట్టి విక్రమార్క ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. పదేళ్ల పాటు అధికారంలో ఉండి ప్రజలను, ఉద్యోగులను నిర్బంధించిన వారు.. ఇప్పుడు ప్రజా సంక్షేమం కోసం ప్రవేశపెట్టిన బ్జడెట్‌ను వినే ఓపిక లేక సభ నుంచి వెళ్ళిపోవడం వారి అహంకారానికి నిదర్శనమని ఆయన మండిపడ్డారు. గత పదేళ్లుగా ప్రతిపక్షంలో ఉన్న నాకు జరిగిన అవమానాలు రికార్డుల్లో స్పష్టంగా ఉన్నాయి. ప్రజల సమస్యల కోసం మైక్ అడిగితే ఇవ్వని వారు, నేడు మేము ప్రతి అంశానికి సమాధానం ఇస్తామన్నా వినకుండా పారిపోతున్నారని భట్టి విక్రమార్క వ్యాఖ్యానించారు. ప్రతి పౌరుడికి సామాజిక, ఆర్థిక న్యాయం అందించడమే తమ ప్రభుత్వ లక్ష్యమని, తమ ఆలోచనలన్నీ ప్రజల అవసరాల చుట్టూనే తిరుగుతాయని ఆయన స్పష్టం చేశారు. దేశ చరిత్రలో ఎక్కడా లేని విధంగా ప్రభుత్వ ఉద్యోగుల సంక్షేమం కోసం తమ ప్రభుత్వం విప్లవాత్మక నిర్ణయం తీసుకుందని భట్టి తెలిపారు. ఏదైనా కారణంతో ప్రభుత్వ ఉద్యోగి మరణిస్తే ఆ కుటుంబం వీధిన పడకూడదన్న ఉద్దేశంతో రూ. 1.20 కోట్ల ప్రమాద భీమా కల్పించామని, దీనివల్ల 7.50 లక్షల కుటుంబాలకు లబ్ధి చేకూరుతుందని వివరించారు. గతంలో ఉద్యోగులను హౌస్ అరెస్టులు చేసి, భయం భయంగా బతికించిన బీఆర్ఎస్ నేతలకు ఈ సంక్షేమం ఇష్టం లేకే సభను వీడారని విమర్శించారు.

# క్షయవ్యాధిపట్ల ప్రజలు అప్రమత్తం అవసరం

(మొదటి పేజీ తరువాయి)

సమాజానికి సవాల్ చేయగలదన్నారు. ఇదిలావుంటే హైదరాబాద్‌లో యువ పల్మనాలజిస్టులు చేపట్టిన చైతన్య కార్యక్రమాన్ని మంత్రి అభినందించారు. ప్రతి ఒక్కరూ ఇలా చైతన్యం చేయడానికి ముందుకు రావాలన్నారు. ఈ క్రమంలో సామాజిక బాధ్యతగా గుర్తించిన యువ వైద్యులు ఓ బృందంప్రజలను అప్రమత్తం చేయడంతో పాటు, చైతన్యం చేయడానికి పూనుకున్నారు. హైదరాబాద్ నగరంలో పెద్ద ఎత్తు ప్రచార కార్యక్రమాలకు దిగారు. మంగళవారం ప్రపంచ టిబి దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రజల్లో చైతన్యం కోసం వాకథాన్ నిర్వహించారు. ఆదివారం సంజీవయ్యపార్క్‌లో నిర్వహించిన వాకథాన్‌తో పాటు మంగళవారం కెబిఆర్ పార్క్‌లో కూడా దీనిని నిర్వహించారు. న్యూ ఏజ్ పల్మనాలజిస్ట్స్ అసోసియేషన్ కోర్ కమిటీ నాపా ఈ కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున చేపట్టింది. ఇందులో ప్రముఖ పల్మనాలజిస్టు డాక్టర్లు డా. అంకిత్ కోట్ల, డా. వివేక్ వర్ధన్ వీరపనేని,డా. బి. అనిరుధ్,డా. రోహిత్ రెడ్డి,డా. గోవర్ధన్ రెడ్డి, డా. కె. ప్రశాంత్ ,డా. ఉపేంద్ర, డా. ఓబుల్ రెడ్డిలు ఉన్నారు. వీరంతా కలసి ఈకార్యక్రమం ద్వారా ప్రజాచైతన్యం కోసం వాకథాన్ మంగళవారం కెబిఆర్ పార్క్ వద్ద నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా సీనియర్ పల్మనాలజిస్టు డాక్టర్లు డా. విష్ణున్ రావు వీరపనేని, డా. సుధాకర్ కంది,డా. టిఎల్ఎన్ స్వామి,డా. దయానంద్ తదితరులు పాల్గొన్నారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రపంచవ్యాప్తంగా 18 లక్షల మరణాలతో 1.04 కోట్ల కొత్త కేసులు నమోదైనవి అని నివేదించిందని అన్నారు. అవగాహనను పెంచడానికి, ప్రపంచ క్షయవ్యాధి దినోత్సవాన్ని 1982 నుండి ప్రతి సంవత్సరం మార్చి 24న జరుపుకుంటున్నామని అన్నారు. తమ బాధ్యతగా నాపా ప్రతినిధులంతా కలసి ప్రజలను చైతన్యం చేపేందుకు ముందుకు వచ్చామని నాపా ప్రతినిధి డాక్టర్ వివేక వర్ధన్ వీరపనేని అన్నారు.

# దక్షిణాది రాష్ట్రాలు సేఫ్!

(మొదటి పేజీ తరువాయి)

అయితే జనాభాతో పని లేకుండా అన్ని రాష్ట్రాలను ఒకే ప్రాతిపదికగా తీసుకొని నియోజకవర్గాల పెంపు ఉంటుందని తాజాగా తెలియడం ఉపశమనం కలిగించే అంశం.

**చివరిగా 2009లో..**

చివరిసారిగా 2009లో నియోజకవర్గాల పునర్విభజన జరిగింది. ఎప్పటినుంచో కొత్తగా నియోజకవర్గాల పునర్విభజన చేపట్టాలని కేంద్ర ప్రభుత్వం భావిస్తోంది. వాస్తవానికి 2009లో నియోజకవర్గాల పునర్విభజన చేపట్టారు కానీ.. వాటి సంఖ్యను మాత్రం పెంచలేదు. అయితే దేశ జనాభా గణనీయంగా పెరిగింది. అందుకే నియోజకవర్గాల సంఖ్యను పెంచాలని భావించింది. 2021లో జనాభా లెక్కలు సేకరించి అందుకు అనుగుణంగా నియోజకవర్గాలు పెంచాలని కేంద్ర ప్రతిపాదించినట్లు ప్రచారం సాగింది. ఈ ప్రతిపాదన తెరపైకి వచ్చిన వెంటనే దక్షిణాది రాష్ట్రాలు తీవ్ర ఆందోళన వ్యక్తం చేశాయి. పార్టీలకు అతీతంగా వ్యతిరేకించాయి.

**ఉత్తరాదిలో పెరిగిన జనాభా..**

జనాభా నియంత్రణ నినాదం ఇప్పటిది కాదు. ఆ నినాదాన్ని పక్కగా పాటించింది దక్షిణ భారతదేశం. కానీ ఉత్తరాది రాష్ట్రాల్లో సంతానం విషయంలో నిబంధనలు పాటించలేదు. అందుకే ఉత్తరాది రాష్ట్రాల్లో జనాభా గణనీయంగా పెరిగింది. ఉత్తరాదితో పోల్చుకుంటే దక్షిణాది రాష్ట్రాల్లో జనాభా తక్కువ. అందుకే జనాభా ప్రాతిపదికన నియోజకవర్గాలను పెంచుకుంటూ పోతే ఉత్తరాది రాష్ట్రాల్లోనే ఎక్కువగా పెరిగిపోతాయి. దక్షిణాది రాష్ట్రాల్లో కొత్తగా నియోజకవర్గాలు పెరగక పోగా.. ఉన్నవి తగ్గిపోయే ప్రమాదం ఉంది. అందుకే జనాభా ప్రాతిపదికన నియోజకవర్గాల పెంపు అంశాన్ని దక్షిణాది రాష్ట్రాలు తీవ్రంగా వ్యతిరేకించాయి. అయితే ఇప్పుడు అటువంటి ప్రతిపాదనలేదని స్పష్టత వస్తోంది.

**దక్షిణాదిలో అదే స్థాయిలో..**

ప్రస్తుతం ఉన్న పార్లమెంటు స్థానాలను మరో 50% పెంచాలన్నది కేంద్ర ప్రభుత్వ ఆలోచనగా తెలుస్తోంది. 50% పెరిగితే లోక్సభ స్థానాలు 816కు పెరిగే ఛాన్స్ ఉంది. అయితే ఉత్తరాది రాష్ట్రాలతో సమానంగా దక్షిణాది రాష్ట్రాల్లో నియోజకవర్గాలు పెరగనున్నాయి. దక్షిణాది ప్రాతినిధ్యం కూడా పెరుగుతుంది. గతం మాదిరిగా ఆలోచన చేస్తున్నట్టు నియోజకవర్గాల పెంపు అనేది జనాభా ప్రాతిపదికన కాకుండా.. దేశవ్యాప్తంగా ఒకే మాదిరిగా పెరిగే ఛాన్స్ ఉంటుంది. ఇది దక్షిణాది రాష్ట్రాలకు ఉపశమనం కలిగించే విషయం.

# ప్రతి పేదవాడికి వైద్యం అందించడమే సర్కారు లక్ష్యం

## చౌటుప్పల్ చైర్ పర్సన్ మొగుదాల పావని రమేష్ గౌడ్





**చౌటుప్పల్ మార్చ్ 24, ప్రభాత సూర్య :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా మంగళవారం చౌటుప్పల్ మున్సిపాలిటీ తంగడపల్లిలో మండల వైద్యాధికారి డాక్టర్ కాటంరాజు ఆధ్వర్యంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పి.హెచ్.సి లో ఏర్పాటు చేసిన ఉచిత ఆరోగ్య మేళాను చౌటుప్పల్ చైర్ పర్సన్ మొగుదాల పావని రమేష్ గౌడ్, డిప్యూటీ డిఎం,హెచ్ఓ డాక్టర్ యశోద, ఉప్పల్ మున్సిపల్ కమిషనర్ జి వెంకట్రామిరెడ్డిలతో కలిసి వారి చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ పావని రమేష్ గౌడ్ ఆరోగ్య కేంద్రంలోని వివిధ విభాగాలను పరిశీలించి, రోగులకు అందజేసే వైద్య సేవల గురించి వైద్యులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మున్సిపల్ చైర్ పర్సన్ మాట్లాడుతూ..ప్రతి పేదవాడికి నాణ్యమైన వైద్యం అందించడమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. ప్రజా పాలనలో భాగంగా గ్రామ స్థాయిలో ఇలాంటి ఆరోగ్య మేళాలు నిర్వహించడం ద్వారా సామాన్య ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందని అన్నారు . ఈ ఆరోగ్య మేళాలో బీపీ, షుగర్ పరీక్షలతో పాటు ఇతర వైద్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన మందులను ఉచితంగా అందిస్తున్నట్లు తెలిపారు.గ్రామస్తులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, ఆరోగ్య సమస్యలను నిర్లక్ష్యం చేయకుండా వెంటనే వైద్యులను సంప్రదించాలని సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందిస్తున్న వైద్య ఆరోగ్య శాఖ అధికారులు, సిబ్బందిని చైర్ పర్సన్ ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో మున్సి పల్ కమిషనర్ జి వెంకటరామిరెడ్డి, డిప్యూటీ డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ యశోద,మండల వైద్యాధికారి డాక్టర్ సి.హెచ్ కాటమరాజు, కౌన్సిలర్లు కోయడ శేఖర్, బుడ్డ సురేష్, నాయకులు కేతరాజు అచ్చయ్య, ఆలే చిరంజీవి,మండల స్థాయి అధికారులు, వైద్యులు, కార్యకర్తలు, పెద్ద ఎత్తున గ్రామస్తులు పాల్గొన్నారు.



## సీసీ రోడ్డు పనులను ప్రారంభించిన దౌల్తాబాద్ సర్పంచ్ వావిలాల సంగీత నర్సింలు

**ప్రభాత సూర్య నర్సాపూర్ మార్చి 24 :** మండల పరిధిలోని దౌల్తాబాద్ మేజర్ గ్రామపంచాయతీ లో సీసీ రోడ్ల పనులను స్థానిక సర్పంచ్ వావిలాల సంగీత నర్సింలు మంగళవారం ప్రారంభించారు, ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దౌల్తాబాద్ గ్రామపంచాయతీ ఎన్ ఆర్ జి ఎస్ పథకం ద్వారా 14 లక్షల రూపాయల నిధులు సీసీ రోడ్డు నిర్మాణ పనులకు మంజూరయ్యాయి అన్నారు, గ్రామ అభివృద్ధి కోసం గ్రామస్తులు సహకారం ఎంతో అవసరమని ఆమె అన్నారు.గ్రామానికి మరిన్ని నిధులు సమకూర్చి గ్రామ అభివృద్ధికి తోడ్పడుతామని అన్నారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ శేఖర్ గౌడ్, వార్డు సభ్యులు ఎండి గౌస్, పి. యాదగిరి, కొన్యాల శ్రీనివాస్, పి.రవి, అసాజీ శ్రవణ్, శిరీష, శెట్టిపల్లి శైలజ, గ్రామస్తులు, ఎం ఏ హకీమ్, బిట్ల మహేష్, అరిగే సాయి కుమార్, మాజీ ఉపసర్పంచ్ రియాజ్ అలీ, కాజా భాయ్, అతి ఖాన్, కిషోర్, వహీద్ ఖాన్, మరియు తదితరులు ఉన్నారు.

## ఈనెల 30న భువనగిరిలో నిర్వహిస్తున్న తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా వర్క్ షాప్ ను జయప్రదం చేయండి

### కొండమడుగు నర్సింహ్మా



**భువనగిరి, మార్చి 24(ప్రభాత సూర్య):** ఈనెల 30వ తేదీన సుందరయ్య భవన్, భువనగిరిలో నిర్వహిస్తున్న తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా వర్క్ షాప్ ను సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొండమడుగు నర్సింహ ఒక ప్రకటన ద్వారా తెలియజేసినారు. వామపక్ష పార్టీలు, వ్యవసాయ కార్మిక సంఘాలు అనేక పోరాటాల ఫలితంగా 2005 సాదించుకున్న మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని కేంద్రంలోని మోడీ బిజెపి ప్రభుత్వం ఎత్తివేసి విబి – జి రామ్ జి చట్టాన్ని తీసుకొచ్చి కూలీల పొట్టలు కొట్టాలని చూస్తున్నారని విమర్శించారు. ప్రతి బడ్జెట్ లో నిధులు తగ్గిస్తు కొత్త కొత్త జీఓలు తెచ్చి కూలీల సంఖ్య తగ్గిస్తూ చేసిన పనికి వారమారం డబ్బులు ఇవ్వకుండా, పని ప్రదేశాల్లో మౌలిక వసతులు తగ్గిస్తూ చట్టంలో ఉన్న హక్కులను కూడా తొలగించారని విమర్శించారు. ప్రధానంగా ఈ వర్క్ షాప్ లో పాత ఉపాధి హామీని కొనసాగించాలని, నూతన చట్టాన్ని రద్దు చేయాలని, భూ సమస్యలను పరిష్కరించాలని ఏప్రిల్ 1 నుండి మే 15 వరకు గ్రామ గ్రామాన పర్యటనలు చేసి వ్యవసాయ కూలీలను, ఉపాధిహామీ కార్మికులను కదిలించి ఉద్యమాలు చేపట్టడానికి పోరాట కర్తవ్యాలను రూపొందిస్తామని తెలిపారు. ఈ వర్క్ షాప్ కు రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు జి. నాగయ్య, ఆర్. వెంకట్రాములు ముఖ్యఅతిథిగా హాజరవుతున్నారని వ్యవసాయ కార్మిక సంఘం మండల, జిల్లా నాయకత్వం అధిక సంఖ్యలో పాల్గొని వర్క్ షాప్ ను జయప్రదం చేయాలని నర్సింహ కోరినారు.

# కాచారంలో ఘనంగా చైత్రమాసం మొదటి మంగళవారం ప్రత్యేక పూజలు..





**ఆలేరు మార్చి 24 ప్రభాత సూర్య:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు సమీప కాచారం కైలాసపురం లోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయములో చైత్రమాస మొదటి మంగళవారం సందర్భంగా ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ వంగపల్లి అంజయ్య స్వామి. హైదరాబాద్ నాచారం వాస్తవ్యులు ఆర్యవైశ్య సంఘం నాయకులు అడ్డగుల్ల శ్రీనివాస్ స్వయంప్రభ దంపతులు అమ్మవారికి చీరే ఒడి బియ్యం ఎసమర్పించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎన్.ఎచ్.ఆర్.ఎ.సి.సి.సి.ఐ నేషనల్ బోర్డు నూతన డైరెక్టర్ లెంకల పల్లి శ్రీనివాస్ ను ఘనంగా శాలువాతో సత్కరించి అభినందించారు. లక్ష రుద్రాక్షల పంపిణీ కార్యక్రమానికి ప్రత్యేక ఆహ్వానితులుగా హైదరాబాద్ బాలాజీ నగర్ కు చెందిన రాష్ట్ర ఆర్యవైశ్య మహిళ నాయకురాలు ములుగు శ్రీలత రామనాథం , సిద్దిపేట జిల్లా మహిళా కాంగ్రెస్ నాయకురాలు సామా ప్రశాంతి లు పాల్గొన్నారు. పూజా కార్యక్రమానల అనంతరం భక్తులకు అన్ని ప్రసాదం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ వంగపల్లి అంజయ్య స్వామి మాట్లాడుతూ మూడు దశాబ్దాలుగా ప్రజలకు అభయ హస్తం అందిస్తూ భక్తుల కోరికలు నెరవేరుస్తున్న అమ్మవారి ఆశీస్సులు అందరిపై ఉండాలని సామాన్య మానవులుగా ఈ దేవాలయాన్ని సందర్శించుకుని ఎంతో గొప్ప మహనీయులుగా ఎదిగిన ఎంతోమంది ఉన్నారని వారిలో మీరు కూడా ఒకరు కావాలని కోరుకుంటున్నట్టు తెలిపారు.ఈ కార్యక్రమంలో జగదేవ్పూర్ ఆర్యవైశ్య నాయకులు బుద్ధ రమేష్ వనజ దంపతులు, హైదరాబాద్ వాస్తవ్యులు బి నాగరాజు పద్మావతి , బి శ్యాంసుందర్ సుకన్య , గంగిశెట్టి నరహరి అంజూర , బచ్చన్నపేట వాస్తవ్యులు బిజ్జాల వీరేశం భారతమ్మ దంపతులు , నాగులూరి అశోక్ సుజాత,కాపర్తి ప్రభాకర్ సునీత దంపతులు , మంచన అరుణా శర్మ , వరలక్ష్మి , సుబ్బు శర్మ , వీణ , జహీరాబాద్ వాణి రేణుక,విజయకుమార్ , రాధిక , ఉదయగిరి సుజాత , శ్రీనివాస్, భువనగిరి గాజుల చంద్రమౌళి సుమలత, వరంగల్ వాస్తవ్యులు సలేంద్ర భారతమ్మ , పి జనార్దన్ మాధవి ఎన్ శ్రీనివాస్ సుజాత కాంగ్రెస్ పార్టీ నాయకులు , పి రాములు రాజేశ్వరి నవాబుపేట, చింతల్ గోపికృష్ణ లావణ్య , కుటుంబ సభ్యులు, సిద్దిపేట వాస్తవ్యులు ఉప్పరపల్లి రోహిత్, మిర్యాలగూడ వాస్తవ్యులు దాచేపల్లి శంకర్, హుజూర్నగర్ వాస్తవ్యులు జనార్ధన్ మాధవి దంపతులు, మిర్యాలగూడ వాస్తవ్యులు మిరియాల స్వాతి యాదగిరి దంపతులు తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ గ్రామీణ ఉపాధి హామీ

### పని ప్రదేశంలో కార్మికులకు మౌలిక వసతులు కల్పించాలి...

### తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు జూకంటి పౌల్ డిమాండ్....



**ఆలేరు మార్చి 24 ప్రభాత సూర్య:** కేంద్రంలోని మోడీ ప్రభుత్వం తీసుకువచ్చిన విబి – జిరాంజి చట్టాన్ని రద్దు చేసి పాత మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని కొనసాగించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు జూకంటి పౌల్ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఉపాధి కార్మికులు పనిచేస్తున్న పని ప్రదేశంలో మౌలిక వసతులు కల్పించాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. మంగళవారం రోజున రాజపేట మండలం బొందుగుల గ్రామంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఉపాధి హామీ కార్మికులు పనిచేస్తున్న పని ప్రదేశాన్ని సందర్శించి వారి సమస్యలను తెలుసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా పౌల్ మాట్లాడుతూ ఎన్నో పోరాటాల ఫలితంగా వచ్చిన జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని కేంద్రంలోని మోడీ ప్రభుత్వం రద్దుచేసి నూతన చట్టాన్ని తేవడం చాలా దారుణమని విమర్శించారు. పాత చట్టంలో కార్మికులకు హక్కులు ఉంటే నూతన చట్టంలో హక్కులు తీసేసి అడుకునే విధంగా చట్టాన్ని రూపొందించారని అన్నారు. గత చట్టం వ్యవసాయ కార్మికులకు, సన్నా చిన్న కారు రైతాంగానికి, పేదలకు ఉపయోగపడితే నేడు మోడీ తెచ్చిన నూతన చట్టం భూస్వాములకు, పెట్టుబడిదారులకు, నయా ధనికులకు ఉపయోగపడుతుందని తెలిపారు. గత చట్టం వేతన డిమాండును రూపొందిస్తే నేటి చట్టం డిమాండ్ కాదు కదా పని లేకుండా పోతుందని ఆవేదన వెలిబుచ్చారు. కార్మికులను రెండుసార్లు ఫోటో తీయడం, కంటి చూపు సరిగా పడటం లేదని చాలామందిని పని నుండి దూరం చేస్తున్నారని విమర్శించారు. ఇప్పటికే నాలుగైదు కిలోమీటర్లు కార్మికులు నడిచి వెళ్లి పని చేయవలసి వస్తుందని, పని ప్రదేశంలో నీడ కోసం టెంట్, తాగడానికి నీళ్లు, ప్రమాదం జరిగితే మెడికల్ కిట్టు లాంటివి కూడా లేవని అన్నారు. పారా, గడ్డపార, తట్ట పనిముట్లు ఇచ్చే నాధుడే లేడని తెలిపారు. ఇప్పటికైనా ప్రభుత్వం నూతన చట్టాన్ని విరమించుకొని పాత చట్టాన్ని కొనసాగించి కార్మికులను యొక్క సమస్యలను పరిష్కరించాలని పౌల్ డిమాండ్ చేశారు.

## కామ్రేడ్ భగత్ సింగ్ పోరాట స్ఫూర్తితో యువత నూతన సమాజ నిర్మాణానికి నడుం బిగించాలి...



**ఆలేరు మార్చి 24 ప్రభాత సూర్య:** యువత మత్తుకు బానిసలు కాకూడదు. కామ్రేడ్స్ భగత్ సింగ్ రాజ్ గురు, సుఖ్ దేవ్ లో 95 వ వర్ధంతి ఆలేరు మండలంలోని మందనపల్లి లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కామ్రేడ్ భగత్ సింగ్ విగ్రహానికి సీపీఐ ఎం.ఎల్ న్యూడెమోక్రసీ గ్రామ కార్యదర్శి తమ్మడి అంజయ్య తో పాటు ఐఎఫ్టియు జిల్లా అధ్యక్షులు పద్మ సుదర్శన్, దొంకెన శ్రీహరి కార్యక్రమానికి హాజరైన పూలమాలలు వేసి క్రొవ్వత్తు లతో మౌనం పాటించి ఘనంగా నివాళు లర్పించారు.ఈ సందర్భంగా సుదర్శన్ మాట్లాడుతూ,కామ్రేడ్ భగత్ సింగ్ బ్రిటీష్ వాడిని తరిమి కొట్టడమే కాకుండా, సమానత్వం తో కూడిన సోషలిజం రావాలని కోరుకున్నాడని, ఆ వెలుగులో తన పోరాటానికి పదునుపెట్టాడని అన్నారు.భగత్ సింగ్ తన చిన్న తనంలోనే నేల లోపట విత్తనం పెడితే మొలకెత్తి పంట నిచ్చినట్లుగా,బాంబులను కూడా భూమిలో నాటితే బాంబులు కూడా వస్తాయా అని తన బంధువులతో మాట్లాడం ఎంత చైతన్యమో అర్థం చేసుకోవాలని అన్నారు.పీ డీ ఎస్ యు జిల్లా నాయకులు ఆర్.ఉదయ్ మాట్లాడుతూ, పిచ్చోడి చేతిలో రాయిలా ప్రవర్తిస్తూ ప్రపంచ దేశాలపై ముఖ్యంగా ఇరాన్ పై అధర్మ యుద్ధం చేస్తూ దేశాధ్యక్షున్ని హత్యచేయడం ను యువత తీవ్రంగా ఖండిస్తూ ముందుకు సాగాలని అన్నారు.ఇతర దేశాల సార్వభౌమాధికారంలో జోక్యం చేసుకుంటూ ఆ దేశాల సంపదను,ప్రధానంగా చమురు నిల్వలను దోచుకోవడానికి సృష్టిస్తున్న కృత్రిమ యుద్ధాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ ఎం.ఎల్ న్యూడెమోక్రసీ, ప్రజా సంఘాల నాయకులు ఆర్.జనార్ధన్,ఆర్.సీత, గ్రామ ఉప సర్పంచ్ పద్మ శశిరేఖ, పీ ఓ డబ్ల్యూ నాయకులు తమ్మడి ఉమ,కడకంచి పద్మ, శాతర్ల స్వరూప,కడకంచి అనిత, పద్మ సింధూ,సిరిమర్తి శాంతమ్మ, సోని,నాయకులు కడకంచి సత్తయ్య, కుర్రి మార్కండేయ, తమ్మడి రమేష్,కడకంచి రమేష్, సుంచు రాములు, దార యాదగిరి,కడకంచి అంజయ్య,కడకంచి బీరయ్య, కొమ్మిడి గోపాల్ రెడ్డి,గోవింద్ పరమేశ్,కడకంచి మధు, తమ్మడి చరణ్,కొమ్మిడి శ్రీకాంత్ రెడ్డి,కొమ్మిడి నర్సింహారెడ్డి, దడిగా మధు,పద్మ బాలు పాల్గొన్నారు.



## ముందస్తు అరెస్టులను తీవ్రంగా ఖండిస్తున్నాం

**తుర్కపల్లి, మార్చి 24 ప్రభాతసూర్య:** ముందస్తు అరెస్టులను తీవ్రంగా ఖండిస్తున్నట్లు వడ్డెర సంఘం నాయకుడు ఓర్సు బిక్షపతి అన్నారు మంగళవారం తుర్కపల్లి మండల కేంద్రంలో వడ్డెర సంఘం నాయకులు అసెంబ్లీ ముట్టడి కార్యక్రమానికి పిలుపునివ్వడంతో వారిని పోలీసులు ముందస్తు అరెస్టు చేసి పోలీస్ స్టేషన్కు తరలించారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2023 సంవత్సరంలో కాంగ్రెస్ ప్రభుత్వం మేనిఫెస్టోలో పెట్టినటువంటి వడ్డెర కార్పొరేషన్ కి వెయ్యి కోట్ల బడ్జెట్ను ఏర్పాటు చేస్తామని చెప్పి గాలికి వదిలేసారని అన్నారు. వడ్డెరలను బీసీ ఏ నుండి తొలగించి ఎస్టీ జాబితాలో చేర్చాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అరెస్టు చేసిన వారిలో వల్లపు మహేందర్ ,ఇరగదిడ్ల కర్ణాకర్ ఉన్నారు.

## తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో ఘనంగా చండూరు మున్సిపాలిటీ చైర్మన్ మరియు కౌన్సిలర్ లకు సన్మానం.....



**ప్రభాత సూర్య చండూర్ ప్రతినిధి:** రోజున తెలంగాణ ప్రాంత పద్మశాలి రాష్ట్ర అధ్యక్షులు కామర్తపు మురళి ఆధ్వర్యంలో కొత్తగా ఎన్నికైన చండూరు మున్సిపాలిటీ చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు, కౌన్సిలర్లు కోడి సుష్మ వెంకన్న, కలిమికొండా జనార్ధన్లను ఘనంగా సన్మానించారు తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం రాష్ట్ర అధ్యక్షులు కామర్తపు మురళి మాట్లాడుతూ పద్మశాలీల ఐక్యంగా ఉండాలని పద్మశాలీలు చట్టసభలో ఉంటేనే పద్మశాలీలకు న్యాయం జరుగుతుందని వచ్చే ఎన్నికలలో పద్మశాలని గెలిపించుకుంటామని పదవులు కూడా వచ్చేలా చేస్తామని రాష్ట్రంలో కచ్చితంగా దామాషా ప్రకారం పద్మశాలీలకు ఇవ్వాల్సిన అసెంబ్లీ సీట్లు కచ్చితంగా ఇవ్వాలని వారు పేర్కొన్నారు.. ఈ కార్యక్రమంలో, పొట్ట బత్తుల సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి కర్ణాటక యాదగిరి మున్సిపల్ చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు, కౌన్సిలర్ కోడి సుష్మ వెంకన్న, కలిమికొండ జనార్ధన్, చండూరు పద్మశాలి సంఘం అధ్యక్షులు గుర్రం బిక్షమయ్య, గౌరవ అధ్యక్షులు పులిపాటి ప్రసన్న, డి సిసిబి డైరెక్టర్ జూలూరుశ్రీనివాస్ ఉపాధ్యక్షులు రాపోలు సత్యనారాయణ, మునుగోడు నియోజకవర్గం పద్మశాలి యువజన సంఘం అధ్యక్షులు ఏలే చంద్రశేఖర్, చెరుపల్లి రాము తదితరులు పాల్గొన్నారు

## నిరోధక పత్తి విత్తనాల సాగువలన దుష్పరిణామాలు ....



**ఆలేరు, మార్చి 24 ప్రభాత సూర్య:** నిరోధక పత్తి విత్తనాల సాగువలన దుష్పరిణామాలు కలుగుతాయని జిల్లా వ్యవసాయ అధికారి వెంకటరమణారెడ్డి అన్నారు. మంగళవారం ఆలేరు మండల కేంద్రంలోని కొలనుపాక రైతు వేదికలో రైతు నేస్తం కార్యక్రమాన్ని నిర్వహించారు .ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కలుపు మందు, నిరోధక పత్తి విత్తనాలు సాగువలన కలిగే దుష్పరిణామాలపై అవగాహన కల్పించారు. హెచ్ టి కాటన్ వల్ల ప్రధాన నష్టాలు చట్టపరమైన సమస్యలు పత్తి విత్తనాలు ప్రభుత్వం అనుమతి లేకుండా విక్రయించడం కొనుగోలు చేయడం చట్ట విరుద్ధమని పేర్కొన్నారు. అలా చేస్తే రైతులు శిక్షార్హుల అవుతారని తెలిపారు. అలాంటి మందులను ఎక్కువగా ఉపయోగించడం వల్ల భూమి సహజ సారాన్ని తగ్గిస్తుందని, అధిక స్ప్రే చేసే కల్పమందులు పర్యావరణానికి హానికరమని ఇతర మొక్కలు, పశువులు, పక్షులపై ప్రతికూల ప్రభావం చూపుతుందని తెలిపారు. తరచూ ఒకే రకమైన మందులు వాడడం వల్ల కలుపు మొక్కలు కూడా మందుకు ప్రతిఘటన పెంచుకుంటాయని అన్నారు. కలుపు మందులతో పని చేసే రైతులు వారి కుటుంబ సభ్యులకు ఆరోగ్య సమస్యలు వచ్చే ప్రమాదం ఉందని అన్నారు. మొదట తక్కువగా అనిపించినా తర్వాత మరింత ఎక్కువగా మందులు వాడాల్సి రావడం వల్ల సాగు ఖర్చులు పెరుగుతాయని అన్నారు. సరియైన పర్యవేక్షణ లేకపోతే దిగుబడి తగ్గే అవకాశం ఉందని తెలిపారు. అధికారులు సూచనలు రైతులు ప్రభుత్వం అనుమతించిన విత్తనాన్నే కొనుగోలు చేయాలని యూరియా వంటి ఎరువులను సమతుల్యంగా వాడాలని వ్యవసాయ శాఖ సూచనలు పాటించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి శ్రీనివాస్ గౌడ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ మోతె మైసయ్య, అగ్రికల్చర్ ఆఫీసర్ రాజ నరేందర్, ఏఈఓ శివకుమార్ రైతులు మాధవరెడ్డి, రమేష్ ,వేణుగోపాల్ , నరేందర్, మల్లయ్య, సోమిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రాణాల అంచున నిలిచిన తల్లి శిశువు

## యశోద మలక్ పేట వైద్యుల సమయోచిత చికిత్సతో ఇరువురి ప్రాణాలూ సురక్షితం

**ఖమ్మం(ప్రభాత సూర్య ప్రతినిధి ):** ప్రాణాలకు ముప్పుగా మారే అత్యంత క్లిష్ట గర్భధారణను విజయవంతంగా నిర్వహించి ముందుగానే జన్మించిన శిశువును సైతం సురక్షితంగా కాపాడిన ఘటన వైద్య రంగంలో విశేషంగా నిలిచింది. అనేక ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్న గర్భిణి అలాగే పుట్టిన వెంటనే శ్వాసకోశ సమస్యలు ఎదుర్కొన్న ప్రీటర్మ్ శిశువును యశోదా సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి మలక్పేట్ వైద్యులు తమ నైపుణ్యం అత్యాధునిక సాంకేతికతతో కాపాడారు. 32 ఏళ్ల గర్భిణికి బైకోర్నుయేట్ యూటరస్ షార్ట్ సర్విక్స్ మధుమేహం థైరాయిడ్ రక్తహీనత వంటి అనేక క్లిష్ట సమస్యలు ఉండటంతో పాటు గతంలో గర్భధారణలో ఇబ్బందులు ఎదురైన చరిత్ర ఉండటంతో ఈ కేసు వైద్యులకు సవాలుగా మారింది. గర్భస్రావం లేదా ముందస్తు ప్రసవం జరిగే ప్రమాదం ఉన్న నేపథ్యంలో డా. జ్యోత్స్న ఆధ్వర్యంలోని వైద్య బృందం సమయానికి స్పందించి అత్యాధునిక లాపరోస్కోపిక్ అబ్డామినల్ సర్క్లాజ్ శస్త్రచికిత్సను విజయవంతంగా నిర్వహించింది. అలాగే బ్లాడర్ డిసెక్షన్ సిస్టోస్కోపీ యూరెటరోస్కోపీ వంటి ప్రక్రియలను కూడా సమర్థవంతంగా పూర్తి చేశారు. రోగిలో ఉన్న రక్తహీనతను తగ్గించేందుకు రక్తం ఎక్కించడంతో పాటు నిరంతర ఫీటల్ మానిటరింగ్ ద్వారా గర్భస్థ శిశువు ఆరోగ్యాన్ని కాపాడారు. తరువాత 34 వారాల్లో గర్భిణికి ఫీటల్ డిస్ట్రెస్ ఏర్పడటంతో అత్యవసర సిజేరియన్ ద్వారా శిశువును ప్రసవించారు. 2.13 కిలోల బరువుతో జన్మించిన శిశువుకు పుట్టిన వెంటనే శ్వాస సమస్యలు తలెత్తడంతో ఎన్ఐసీయూ లో చేర్పించి ప్రత్యేక చికిత్స అందించారు. డా. సత్యప్రియ




సాహూ పర్యవేక్షణలో శిశువుకు సిపిఏపి ద్వారా శ్వాస సహాయం జాండీస్కు ఫోటోథెరపీ హైపోకాల్సీమియాకు మందులు అందించడంతో శిశువు ఆరోగ్యం క్రమంగా మెరుగుపడింది. కేవలం 38 గంటల్లోనే శ్వాస సమస్య తగ్గిపోవడం క్రమంగా తల్లిపాలను స్వీకరించడం ప్రారంభించడం ఎటువంటి ఇన్ఫెక్షన్ లక్షణాలు కనిపించకపోవడం వైద్యులను ఆనందానికి గురి చేసింది. చికిత్స అనంతరం తల్లి శిశువు ఇద్దరినీ స్థిర ఆరోగ్య పరిస్థితిలో డిశ్చార్జ్ చేశారు. ఈ సందర్భంగా డా. జ్యోత్స్న మాట్లాడుతూ ఇలాంటి క్లిష్ట గర్భధారణలను సమయానికి గుర్తించి సరైన శస్త్రచికిత్స చేయడం ద్వారా మంచి ఫలితాలు సాధించవచ్చునని అన్నారు. డా. సత్యప్రియ సాహూ మాట్లాడుతూ ప్రీటర్మ్ శిశువులకు తక్షణమే సరైన చికిత్స అందిస్తే ప్రమాదాలను అధిగమించవచ్చు అని తెలిపారు. యశోదా ఆసుపత్రి యాజమాన్యం తెలిపిన ప్రకారం అత్యాధునిక వైద్య సదుపాయాలు అనుభవజ్ఞులైన వైద్య బృందం సమన్వయంతో కూడిన చికిత్స విధానాల వల్ల ఇలాంటి క్లిష్ట కేసులను కూడా విజయవంతంగా నిర్వహిస్తున్నామని మలక్పేట్ యశోదా సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి అసోసియేట్ వైస్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ చిదుర తెలిపారు.

### మహిళా అభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖలో

# పోస్టులకు దరఖాస్తులు ఆహ్వానం

## జిల్లా మహిళా అభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ అధికారిణి డాక్టర్ విజేత వేల్పుల

**ఖమ్మం( ప్రభాత సూర్య ప్రతినిధి ):** మహిళా అభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ ఖమ్మం జిల్లాలో సఖి డిహెచ్ఈ డబ్ల్యు ఎస్ఏపి కేంద్రాలలో ఖాళీగా ఉన్న పోస్టులను ఔటసోర్సింగ్ విధానంలో భర్తీ చేయుటకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు మహిళా అభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ అధికారిణి డాక్టర్ విజేత వేల్పుల తెలిపారు.అర్హత గల మహిళా అభ్యర్థులు తమ దరఖాస్తులను పూర్తి వివరాలతో సంబంధిత ధృవపత్రాల నఖలు తో పాటు సమర్పించవలెను. సంబంధిత అర్హతలు నిబంధనలు మరియు ఇతర వివరాలు 31.03.2026 లోపు జిల్లా మహిళా అభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ కార్యాలయం ఖమ్మం (ఎస్ -31 కోర్ట్ కాంప్లెక్స్) వద్ద ధరఖాస్థులు సమర్పించవలెను.పూర్తి వివరాలు కోసం జిల్లా వెబ్సైట్ ఖమ్మం.తెలంగాణ.గవర్నమెంట్.ఇన్ ను సందర్శించవచ్చు.

**ఖాళీల వివరాలు**

సైకో సోసియల్ కౌన్సిలర్ -- 01 పోస్టు

**అర్హత:** సైకాలజీ / న్యూరోసైన్సెస్లో డిగ్రీ / డిప్లొమా.మహిళలై ఉండాలి.సంబంధిత రంగంలో ప్రభుత్వ / ప్రభుత్వేతర సంస్థ లలో కనీసం (8) సంవత్సరాల అనుభవం ఉండాలి.స్త్రీ శిశు సంక్షేమ శాఖ లో పని చేసిన వారికి ప్రాధాన్యత ఉంటుంది.

**వయస్సు:** 21--45 సంవత్సరాలు (01.07.2026 నాటికి 21 నుండి 45 లోపు ఉండాలి)

మల్టీపర్పస్ స్టాఫ్ /కుక్ -- 01 పోస్టు

**అర్హత:** టెన్త్ ఉత్తీర్ణత. సంబంధిత పనిలో (5) సంవత్సరాల అనుభవం ఉండాలి.

వయస్సు: 21--45 సంవత్సరాలు (01.07.2026 నాటికి 21 నుండి 45 లోపు ఉండాలి)

జెండర్ స్పెషలిస్ట్ -- 01 పోస్టు

**అర్హత:** సోషల్ వర్క్ లేదా ఇతర సామాజిక శాస్త్రాలలో డిగ్రీ / పీజీ చేసిన మహిళలై ఉండాలి... పీజీ చేసిన వారికి ప్రాధాన్యత. సంబంధిత రంగంలో కనీసం 5 సంవత్సరాల అనుభవం ఉండాలి.

**వయస్సు:** 21--45 సంవత్సరాలు (01.07.2026 నాటికి 21 నుండి 45 లోపు ఉండాలి)



ఆయా -- 01 పోస్టు

**అర్హత:** 6 సంవత్సరాల లోపు పిల్లల సంరక్షణలో అనుభవం, 10వ తరగతి లేదా ఇంటర్మీడియట్ విద్యార్హత ఉన్న మహిళలై ఉండాలి.

**వయస్సు:** 25--50 సంవత్సరాలు (01.07.2026 నాటికి 25 నుండి 50 లోపు ఉండాలి)

**గమనికలు**

1. ఈ శాఖ యందు అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును.
2. ఈ పోస్టులు పూర్తిగా ఒప్పంద పద్ధతిలో భర్తీ చేయబడును.
3. ఎంపిక ప్రక్రియ జిల్లా స్థాయి సెలక్షన్ కమిటీ ద్వారా జరుగుతుంది. అర్హత గల అభ్యర్థినులు నిబంధనలకు అనుగుణంగా ఎంపిక చేయబడతారు.
4. అసంపూర్ణ ధరఖాస్థులు ఆలస్యం గా వచ్చిన ధరఖాస్థులు స్వీకరించబడవు5. సెలక్షన్ కమిటీ నిర్ణయం తుది నిర్ణయం.
6. సెలవు దినములలో ధరఖాస్థులు స్వీకరించబడవు.

## తప్పుడు కేసులు పెరుగుతున్నాయి

న్యూఢిల్లీ: దేశవ్యాప్తంగా క్రిమినల్ న్యాయ వ్యవస్థలో పెరుగుతున్న తప్పుడు ఫిర్యాదులు, కల్పిత ఆరోప ణలు, నకిలీ సాక్ష్యాల సమస్యపై దాఖలైన ప్రజా ప్రయోజన వ్యాజ్యం (పిల్)పై సుప్రీంకోర్టు మంగళవారం విచారణ చేపట్టింది. ఈ అంశంపై స్పందన తెలియజేయాలంటూ కేంద్ర ప్రభుత్వం, అన్ని రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలకు నోటీసులు జారీ చేసింది.భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జాయ్ మాల్యా బాగ్చీలతో కూడిన ధర్మాసనం.. న్యాయవాది అశ్విని కుమార్ ఉపాధ్యాయ్ దాఖలు చేసిన ఈ పిటిషన్పై విచారణ జరిపి ఈ ఉత్తర్వులు ఇచ్చింది. ఈ కేసులో తదుపరి విచారణ మే 11న జరిగే అవకాశం ఉంది.భారతీయ నాగరిక సురక్షా సంహిత (బీఎన్ఎస్-ఎస్), 2023లోని సెక్షన్లు 215, 379లను ఉన్నది ఉన్నట్లుగా అన్వయిం చడం వల్ల పలు శిక్షాస్మృతి నిబంధనలు నీరుగారి పోతున్నాయని పిటిషన్లో పేర్కొన్నారు. దీనివల్ల కొందరు వ్యక్తులు పోలీస్ స్టేషన్లను తప్పుడు ఎఫ్ఐఆర్ లతో, కోర్టులను తప్పుడు కేసులతో ముంచెత్తు తున్నారని ఆరోపించారు. ప్రస్తుత చట్టాల ప్రకారం తప్పుడు కేసుల బాధితులు నేరుగా న్యాయపోరాటం చేసేందుకు కోర్టు నుంచి ముందస్తు అనుమతి తప్పనిసరి కావడం, జవాబుదారీతనానికి ఇది అడ్డంకిగా మారిందని పిటిషనర్ వాదించారు.తప్పుడు కేసుల బెదిరింపుల వల్ల అమాయకులు తీవ్రంగా నష్టపోతున్నారని, కొందరు ఆత్మహత్యలకు కూడా పాల్పడుతున్నారని పిటిషన్లో ఆవేదన వ్యక్తం చేశారు. ఉత్తరప్రదేశ్లోని ఫతేపూర్ జిల్లాలో ఒక కుటుంబం తప్పుడు కేసుల బెదిరింపులతో ఆత్మహత్య చేసుకున్న ఘటనను ఈ సందర్భంగా ప్రస్తావించారు.

## శ్రీరామనవమి సందర్భంగా తుగ్గలిలో దేశపు ఎద్దుల రాతి దూలము పోటీలు

తుగ్గలి: శ్రీరామనవమి పండుగను పురస్కరించుకుని మండల కేంద్రమైన తుగ్గలి లో ఉమ్మడి గ్రంథాలయ సంస్థ చైర్మన్ తుగ్గలి నాగేంద్ర,మాజీ జెడ్పిటిసి వరలక్ష్మి ల సహాయ సహకారాలతో 28వ తేదీ శనివారం రోజున గ్రామ పెద్దల సమక్షంలో దేశపు ఎద్దుల బండలాగుడు పోటీలను నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలియజేశారు. గెలుపొందిన విజేతలకు మొదటి బహుమతి తుగ్గలి నాగేంద్ర 30000, రెండవ బహుమతి బెస్త ఐస్ మల్లయ్య 25000,మూడవ బహుమతి గుత్తి ఎస్పై సురేష్ 20000, నాలుగవ బహుమతి బెస్త పరుశురాం 15000, ఐదవ బహుమతి శ్రీఆంజనేయులు 10000, ఆరవ బహుమతి తుగ్గలి ట్రాక్టర్ యూనియన్ 5000 రూపాయల నగదు బహుమతులను అందజేయనున్నారు.ఆసక్తిగల వృషభ యజమానులు 28వ తేదీ ఉదయం 8 గంటల లోపు 9959491416, 9603310110 నంబర్లను సంప్రదించి పేర్లను నమోదు చేసుకోవాలని నిర్వాహకులు తెలియజేశారు.

## భారతీయుల భద్రతే ప్రథమ ప్రాధాన్యత

**న్యూఢిల్లీ మార్చి 24:** పశ్చిమాసియాలో యుద్ధం నేపథ్యంలో, గల్ఫ్ దేశాల్లో చిక్కుకున్న భారతీయుల భద్రతే ప్రథమ ప్రాధాన్యతగా తీసుకున్నామని ప్రధానమంత్రి నరేంద్రమోదీ అన్నారు. ఆయా దేశాల్లో చిక్కుకున్న మనవారిని సురక్షితంగా తీసుకువచ్చామని తెలిపారు. పశ్చిమాసియాలో యుద్ధ పరిస్థితులపై ఆయన రాజ్యసభలో మాట్లాడుతూ, పశ్చిమాసియా పరిస్థితులను నిశితంగా పరిశీలిస్తున్నామని అన్నారు.అక్కడ యుద్ధం జరగడం వల్ల ప్రపంచవ్యాప్తంగా అనేక సమస్యలు వస్తున్నాయని, ఇంధన సంక్షోభానికి దారితీసిందని ఆందోళన వ్యక్తం చేశారు. మన దేశంలో ముడి చమురు, గ్యాస్, ఎరువుల రవాణాకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకున్నామని తెలిపారు. ప్రస్తుతం మనకు సరిపడా ఇంధన నిల్వలు ఉన్నాయని తెలిపారు. మరోవైపు, హర్మూజ్ జలసంధి మీదుగా భారత చమురు నౌకలు వస్తున్నాయని వెల్లడించారు.ఆ నౌకలు సురక్షితంగా మన పోర్టులకు చేరేలా చర్యలు తీసుకు న్నామని పేర్కొన్నారు. పశ్చిమాసియాలో ఉద్రిక్తతల కారణంగా అక్కడి నుంచి 3.54 లక్షల మంది భారతీయులను స్వదేశానికి తీసుకువచ్చామని అన్నారు. ఈ దాడుల్లో కొంతమంది భారతీయులు ప్రాణాలు కోల్పో యారని సభకు తెలిపారు. గల్ఫ్ దేశాలతో చర్చలు జరుపుతున్నట్లు వెల్లడించారు. సమస్యలకు చర్చలు, సంప్రదింపులే ఏకైక పరిష్కారమని ప్రధాని మోదీ అన్నారు.

## హెచ్పివి వ్యాక్సిన్ పై ప్రజలకు అవగాహన... డిప్యూటీ డిఎంహెచ్ఓ రఘురామిరెడ్డి

**మద్దికేర:** మద్దికేర మండలం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం 14 సంవత్సరాలు పూర్తయిన బాలికలకు మరియు వారి కుటుంబ సభ్యులకు డిప్యూటీ డిఎం హెచ్ ఓ డాక్టర్ రఘురాం రెడ్డి హెచ్పివి వ్యాక్సిన్ పై మంగళవారం రోజున అవగాహన కలిగించారు.అనంతరం మాట్లాడుతూ గర్భాశయ ముఖద్వారా క్యాన్సర్ నుండి రక్షించడానికి హెచ్పివి వ్యాక్సిన్ దోహదపడుతుందన్నారు.

# గీతంలో జాతీయ టెక్ ఫెస్ట్ హవానా ప్రారంభం






**పటాన్చెరు, మార్చి 24,ప్రభాత సూర్య.** మండలం లోని ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్న రెండు రోజుల జాతీయ స్థాయి టెక్ ఫెస్ట్ హవానా–2026 మంగళవారం హైదరాబాదులోని గీతం స్కూల్ ఆఫ్ కోర్ ఇంజనీరింగ్ లో ఘనంగా ప్రారంభమైంది. సాంకేతిక నైపుణ్యం అనుభూతులతో స్ఫూర్తిని రగిల్చే ఈ కార్యక్రమాన్ని ఈఈసీఈ విభాగానికి చెందిన జీ–ఎలక్ట్రా (స్మార్ట్ సిస్టమ్స్ క్లబ్) నిర్వహిస్తోంది. అత్యాధునిక ఆవిష్కరణలను అన్వేషించడానికి, సృజనాత్మకతను పెంపొందించడానికి, అవకాశాల సరిహద్దులను పునర్నిర్వచించడానికి దేశవ్యాప్తంగా ఉన్న ప్రతిభావంతులను ఆకర్షించేందుకు ఈ ప్రతిష్టాత్మక కార్యక్రమం తోడ్పడుతోంది. ప్రారంభోత్సవంలో కాగ్నిటివ్ బోటిక్స్ చైర్మన్ ఉదయ కుమార్ దింత్యాల గౌరవ అతిథిగా పాల్గొన్నారు. విద్య, ఆరోగ్య సంరక్షణ వంటి పరిశ్రమలను తీర్చిదిద్దడంలో సాంకేతికతకున్న పరివర్తన శక్తిని నొక్కిచెబుతూ, స్పష్టత, లక్ష్యంతో సమస్యలను పున:సృష్టించుకోవాలని విద్యార్థులను ప్రోత్సహించారు. యాడ్ఆన్ మో సహ వ్యవస్థాపకుడు శ్రావంత్ గాజుల ఈ కార్యక్రమంలో గౌరవ అతిథిగా పాల్గొని, కీలకమైన వ్యవస్థాపక అంతర్దృష్టులను పంచుకున్నారు. విద్యార్థులు కంఫర్ట్ జోన్ల నుంచి బయటకు వచ్చి, సమస్య పరిష్కారంపై దృష్టి సారించి, అర్థవంతమైన వృత్తిపరమైన నెట్ వర్కులను నిర్మించుకోవాలని సూచించారు. ప్రారంభోత్సవ కార్యక్రమంలో గీతం స్కూల్ ఆఫ్ కోర్ ఇంజనీరింగ్ డైరెక్టర్ ప్రొఫెసర్ రమేష్ వడ్డి పాల్గొనగా, ఈఈసీఈ విభాగాధిపతి ప్రొఫెసర్ మాధవి తాతినేని స్వాగతోపన్యాసం చేశారు. జీ–ఎలక్ట్రా ఉపాధ్యక్షుడు ఏ.వేణుగోపాల్ స్మార్ట్ సిస్టమ్స్ క్లబ్ కార్యకలాపాలపై నివేదికను సమర్పించగా, సంయుక్త కార్యదర్శి కె.శ్రావ్య వందన సమర్పణ చేశారు. సహ నిర్వాహకురాలు డాక్టర్ డి.అనిత, జీ–ఎలక్ట్రా అధ్యక్షుడు ఎం.గౌరీశంకర్ లతో కలిసి అధ్యాపకుడు ఎం. నరేష్ కుమార్ కార్యక్రమ నిర్వహణను సమన్వయం చేశారు. హవానా–2026లో రోబో రేస్, రోబో సాకర్, ప్రాజెక్టు ఎక్స్ పో, హ్యాకథాన్, కోడథాన్ వంటి విభిన్న రకాల పోటీలతో పాటు, కృత్రిమ మేధస్సు, బ్లాక్ చెయిన్, రోబోటిక్స్ వంటి వర్ధమాన సాంకేతికతలపై సెషన్లు కూడా నిర్వహించారు. హైదరాబాదు నలుమూలల నుంచి 25 కళాశాలలకు చెందిన పలు బృందాలు ఈ పోటీలలో ఉత్సాహంగా పాల్గొంటున్నారు.ఈ కార్యక్రమం విజ్ఞాన వినిమయం, నైపుణ్యాభివృద్ధి, పరిశ్రమలతో పరస్పర సహకారానికి ఒక ఉత్తేజకరమైన వేదికను అందించింది. తద్వారా ఆవిష్కరణలను, సాంకేతిక నైపుణ్యాన్ని పెంపొందించాలనే గీతం యొక్క నిబద్ధతను ఇది మరింత బలోపేతం చేసింది. బుధవారం కూడా ఈ కార్యక్రమం కొనసాగనుంది.

# గీతంలో ఆధునిక కృత్రిమ మేధస్సుపై కార్యశాల







**పటాన్చెరు, మార్చి 24,ప్రభాత సూర్య :** మండలంలోని గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ కు చెందిన గణిత, గణాంక శాస్త్ర విభాగం 'ఆధునిక ఏఐ అన్వేషణ: సహజ భాషా ప్రాసెసింగ్ నుంచి అభిజ్ఞా మేధస్సు వరకు' పేరిట నిర్వహిస్తున్న రెండు రోజుల ఆచరణాత్మక కార్యశాలను మంగళవారం ఉదయం లాంఛనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో హైదరాబాదు విశ్వవిద్యాలయానికి చెందిన ప్రొఫెసర్ శిబా ఉద్గాట ముఖ్య అతిథిగా, కేపీఎమ్ జీ గ్లోబల్ డెలివరీ సెంటర్, హైదరాబాదుకు చెందిన డాక్టర్ కె. సంపత్ కుమార్ ఆత్మీయ అతిథిగా పాల్గొన్నారు. ముఖ్య అతిథి మాట్లాడుతూ, మానవ మెదడు యొక్క అద్భుతమైన సామర్థ్యాలను, దక్షతను వివరిస్తూ, మానవ మేధస్సు అనేక అంశాలలో కృత్రిమ మేధస్సును అధిగమిస్తూనే ఉందని నొక్కి చెప్పారు. విద్యార్థులంతా ఆత్మవిశ్వాసంతో ఉండాలని, నిరంతరం నేర్చుకోవాలని, ఏఐని సామాజిక ప్రయోజనానికి ఒక సాధనంగా బాధ్యతాయుతంగా ఉపయోగించాలని ప్రొఫెసర్ ఉద్గాట ప్రోత్సహించారు. ఏఐ యొక్క వేగవంతమైన పరిణామం గురించి గౌరవ అతిథి ప్రసంగిస్తూ, 'అటెన్షన్ ఈజ్ ఆల్ యు నీడ్' వంటి ప్రాథమిక పరిశోధనల నుంచి చాట్ జీపీటీ వంటి ఆధునిక అప్లికేషన్ల వరకు దాని పురోగతులను వివరించారు. వివిధ పరిశ్రమలలో ఏఐ తీసుకొస్తున్న పరివర్తనాత్మక ప్రభావాన్ని, ఏఐని వినియోగించుకోవడంలో పెరుగుతున్న డెవలపర్ల పాత్రను వివరించారు. సైబల్ సెక్యూరిటీతో సహా కొత్తగా ఎదురయ్యే సవాళ్లకు సిద్ధంగా ఉండాల్సిన ప్రాముఖ్యతను డాక్టర్ సంపత్ కుమార్ వివరించారు. ఈ కార్యశాలలో డాక్టర్ పి.కృష్ణమూర్తి (ఐఐఐటీ హైదరాబాదు), ప్రొఫెసర్ రమేష్ కుమార్ మిశ్రా (హైదరాబాదు విశ్వవిద్యాలయం), ప్రొఫెసర్ అనిమేష్ ముఖర్జీ (ఐఐటీ ఖరగ్ పూర్) వంటి ప్రముఖ నిపుణులు పాల్గొంటున్నారు. కృత్రిమ మేధస్సు, సహజ భాషా ప్రాసెసింగ్, కాగ్నిటివ్ సైన్స్ లలోని ఇటీవలి పురోగతులను, వాటి గణిత, గణన పునాదులపై అవగాహన కల్పించడమే లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ఇందులో ప్రముఖ సంస్థలకు చెందిన విద్యావేత్తలు, పరిశోధకులు నైపుణ్యోపన్యాసాలు చేయడంతో పాటు ఆచరణాత్మక శిక్షణ కూడా ఇస్తున్నారు. ఇందులో పాల్గొంటున్న వారు, లార్జ్ లాంగ్వేజ్ మోడల్స్, ఏజెంటిక్ ఏఐ, బహుభాషా ఎన్ఎల్ పీ, కాగ్నిటివ్–ప్రేరిత వ్యవస్థలతో సహా అభివృద్ధి చెందుతున్న ఏఐ సాంకేతికతలపై ఆచరణాత్మక అనుభవాన్ని పొందడంతో పాటు వివిధ పరిశ్రమలలో వాటి వినియోగంపై అవగాహనను కూడా ఏర్పరచుకుంటున్నారు. తొలుత, స్కూల్ ఆఫ్ సైన్స్ ప్రిన్సిపాల్ డాక్టర్ మోతహర్ రెజా అతిథులను స్వాగతించి, సత్కరించారు. విభాగాధిపతి డాక్టర్ జాదవ్ గణేష్ మార్గదర్శనంలో, డాక్టర్ కె.కృష్ణ, డాక్టర్ కె.భీమశంకర్ సహకారంతో డాక్టర్ డి. మల్లికార్జునరెడ్డి ఈ కార్యశాలను సమన్వయం చేస్తున్నారు. విద్యార్థి సమన్వయకర్తలు సహస్ర, దీప, సుష్మిక, స్నేహలు వారికి సహకరిస్తున్నారు. ఎం.ఎస్సీ. డేటా సైన్స్, బీ.ఎస్సీ. సీఎస్ సీఎస్, బీ.ఎస్సీ. స్టాటిస్టిక్స్ కోర్సులను అభ్యసిస్తున్న విద్యార్థులతో పాటు పలువురు అధ్యాపకులు, పరిశ్రమ నిపుణులు తదితరులు ఈ కార్యశాలలో పాల్గొంటున్నారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి నిరుపేదలకు ఓ వరం

### కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గొట్టిముక్కల వెంకటేశ్వరరావు



**కూకట్ పల్లి, మార్చి 24 (ప్రభాత సూర్య):** ముఖ్యమంత్రి సహాయ నిధి నిరుపేదలకు ఓ వరం అని శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గొట్టిముక్కల వెంకటేశ్వరరావు అన్నారు. శేరిలింగంపల్లి నియోజకవర్గం వెంకటేశ్వర నగర్ డివిజన్ పరిధిలోని ప్రగతి నగర్ లో నివాసం ఉంటున్న పోశాల రాజు తండ్రి, అజ్మీర్ తల్లి తీవ్ర అనారోగ్యంతో గుర్రై సమస్యతో బాధపడుతూ హాస్పిటల్లో చికిత్స పొందారు. ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న ఆయనకు సహాయం అందించేందుకు వెంకటేశ్వర నగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మందుల శివకుమార్ ను సంప్రదించగా, గొట్టిముక్కల వెంకటేశ్వర రావు సహకారంతో ముఖ్యమంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేసుకున్నారు. దీనికి సంబంధించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వారి కుటుంబ సభ్యులకూ వైద్య చికిత్స కోసం ఆర్థిక సహాయాన్ని మంజూరు చేశారు. ఈ చెక్కును గొట్టిముక్కల వెంకటేశ్వరరావు చేతుల మీదుగా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సంబంధిత సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా పోశాల రాజు, అజ్మీర్ లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి, గొట్టిముక్కల వెంకటేశ్వరరావు కీ, మందుల శివకుమార్ కు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రగతి నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు మాచర్ల విష్ణు, ప్రధాన కార్యదర్శి రఘుగౌడ్, కోశాధికారి శంకర్ రావు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శ్రీకాంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రగతి నగర్‌లో ఘనంగా ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహా ఆవిష్కరణ

**కుత్బుల్లాపూర్, మార్చి 24 (ప్రభాత సూర్య):** ప్రగతినగర్‌లోని అలీప్ సర్కిల్‌లో ఏర్పాటు చేసిన తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహాన్ని మంగళవారం కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కోలన్ హనుమంత్ రెడ్డి ఘనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నిజాంపేట్ సర్కిల్ పరిధిలోని పలువురు ప్రముఖులు హాజరై ప్రొఫెసర్ జయశంకర్‌కు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధనలో ఆయన చేసిన కృషి అమోఘమని కొనియాడారు. తెలంగాణ భావజాలాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లడంలో ఆయన పోషించిన పాత్రను స్మరించుకుంటూ, ఆయన ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కట్టుబడి ఉండాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆచార్య జయశంకర్ విగ్రహ కమిటీ సభ్యులు జి వేణుగోపాలరావు, ఎస్ శివకుమార్, ఎన్ రవికుమార్, ఏ వీర్రాజు, ఎస్ సందీప్, టి ఈశ్వర్ స్థానిక నాయకులు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.





## జాతీయ సదస్సులో ప్రతిభ కనపరిచిన భాను కిరణ్

**సంస్థాన్ నారాయణపురం, మార్చి 24(ప్రభాత సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రానికి చెందిన డాక్టర్ శికిలమెట్ల భాను కిరణ్ జాతీయ స్థాయి వైద్య సదస్సులో మెరిశారు. ఏపీలోని కాటూరి మెడికల్ కళాశాలలో నిర్వహించిన నేషనల్ కాన్ఫరెన్స్‌లో, కమ్యూనిటీ మెడిసిన్ విభాగం నుండి ఆమె చేసిన పోస్టర్ ప్రెజెంటేషన్‌కు ద్వితీయ బహుమతి లభించింది.ప్రస్తుతం ఆమె ప్రభుత్వ సిద్ధార్థ వైద్య కళాశాలలో పీజీ చదువుతున్నారు. కళాశాలకు కీర్తి తెచ్చినందుకు గాను ప్రిన్సిపల్ డాక్టర్ ఆలపాటి ఏడుకొండలరావు, అధ్యాపకులు ఆమెను అభినందించారు. తన కుమార్తె సాధించిన విజయం పట్ల తండ్రి వెంకటేశ్వర్లు, తల్లి విజయ హర్షం వ్యక్తం చేశారు.

## మత్తు పదార్థాల జోలికి పోవొద్దు... జీవితాన్ని నాశనం చేసుకోవద్దు

### విద్యార్థులకు సూచించిన జగద్గిరిగుట్ట సి ఐ వెంకటేశం






**కుత్బుల్లాపూర్, మార్చి 24 (ప్రభాత సూర్య):** మత్తు పదార్థాల పట్ల చిన్ననాటి నుంచే అవగాహన కలిగి ఉండాల్సిన అవసరం ఉందని జగద్గిరిగుట్ట పోలీస్ స్టేషన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ వెంకటేశం తెలిపారు. స్థానిక రాజీవ్ గృహకల్ప లోని సంస్కృతి పాఠశాలలో జగద్గిరిగుట్ట పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు డ్రగ్స్ పై అవగాహన శిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ తెలిసి తెలియని వయసులో కొందరు మత్తు పదార్థాలకు బానిస అవుతూ తమ జీవితాలను నాశనం చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దీపం కాలుతుందని తెలిసి దానిని ఎవరు ముట్టుకోబోరని, అదేవిధంగా మత్తు పదార్థాల జోలికి కూడా పోవద్దని సూచించారు. సొసైటీలో నకిలీ వస్తువులు ఏ విధంగా అయితే లభ్యమవుతున్నాయో అదే స్థాయిలో మత్తు పదార్థాలు కూడా అందుబాటులో ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. వాటిని నియంత్రించడంలో పోలీస్ శాఖ కట్టు దిట్టమైన చర్యలు చేపడుతుందని స్పష్టం చేశారు. యువత మత్తు పదార్థాల పట్ల మరింత అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందన్నారు. బాలికలు అన్ని విషయాల్లో జాగ్రత్తగా ఉండాలని సూచించారు. తెలిసిన వ్యక్తులైన, తెలియని వ్యక్తులైన తమ పట్ల అనుచితంగా ప్రవర్తించినట్లయితే వెంటనే పోలీసులను ఆశ్రయించాలని సూచించారు. బాలికలకు రక్షణ కోసం షీ టీం లను కూడా ప్రభుత్వం ఏర్పాటు చేసిందని తెలిపారు. సోషల్ మీడియా ప్రభావానికి అస్సలు గురి కావద్దని, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు సూచించిన విధంగా సత్ప్రవర్తనతో మెలగాలని సిఐ తెలిపారు. విద్యార్థులు సొసైటీ పట్ల బాధ్యతాయుతంగా మెలగాలని సూచించారు. ఎవరైనా అపాయంలో ఉంటే వారికి తప్పకుండా సహాయం చేయాలని కోరారు. కార్యక్రమంలో ఎస్సైలు, కానిస్టేబుళ్లు, పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## శ్రీశ్రీశ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయం వాల్ పోస్టర్, ప్రచార రథంను ప్రారంభించిన సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి, లింగస్వామి





**సంస్థాన్ నారాయణపురం, మార్చి 24(ప్రభాత సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలోని స్థానిక చౌరస్తాలో శ్రీశ్రీశ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయంలో శ్రీరామనవమి రోజున శ్రీ సీతారాముల కల్యాణ మహోత్సవం తేదీ శుక్రవారం రోజున అంగరంగ వైభవంగా జరగనున్నది ఈ యొక్క కార్యక్రమము వాల్ పోస్టర్లు, ప్రచార రథం ను ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రారంభించిన సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి . ఈ కార్యక్రమంలో దేవాలయం చైర్మన్ వడ్డేపల్లి రాములు, కమిటీ సభ్యులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు



# వెనుకబడిన వర్గాల అభ్యున్నతే ఆదార్ పార్టీ లక్ష్యం

రాష్ట్రంలో మిగతా రాజకీయ పార్టీలకు ప్రత్యామ్నాయం ఆదార్ పార్టీయే

త్వరలో జరిగే ఖమ్మం కార్పొరేషన్ ఎన్నికల్లో సత్తా చాటుతాం

ఖమ్మంలో జరిగిన సమావేశంలో ఆదార్ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు డా.ఈడా శేషగిరి రావు

ఖమ్మం( ప్రభాత సూర్య ప్రతినిధి): వెనుకబడిన వర్గాల అభ్యున్నతే ఆదార్ పార్టీ లక్ష్యంమని రాష్ట్రంలోని ప్రధాన పార్టీలకు సరైన ప్రత్యామ్నాయం ఆదార్ పార్టీయేనని ఆ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు సుప్రీంకోర్టు న్యాయవాది డా.శేషగిరిరావు పేర్కొన్నారు.మంగళవారం ఖమ్మంలో జిల్లా అధ్యక్షులు కుక్కల నాగేశ్వరరావు గౌడ్ అధ్యక్షతన జరిగిన ఆదార్ పార్టీ రాష్ట్ర స్థాయి సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ పాలకులు ఎస్సీ ఎస్టీ బీసీ లును కేవలం ఓటు బ్యాంకు రాజకీయాలుగా వాడుకున్నారని ఏలాంటి రాజ్యాంగబద్ధమైన పదవులు ఇవ్వలేదని తమకు అన్యాయం జరిగిందని కేవలం తమ స్వప్రయోజనాల కోసం తమ పదవుల కోసమే తమను వాడుకొని విస్మరించారని అణగారిన వర్గాల హక్కుల సాధనకు ఆదార్ పార్టీని స్థాపించటం జరిగిందన్నారు.పార్టీలన్నీ కుటుంబ పాలనకే ప్రాధాన్యమిస్తున్న తరుణంలో వాటిని నిరోధించాలన్నదే మా ప్రధాన ఉద్దేశమన్నారు. 2028 లో జరిగే ఎన్నికల్లో మేమెంత మాకెంత అనే నినాదంతో ముందుకెళ్తున్నామనన్నారు. గతంలో జరిగిన అన్ని ఎన్నికల్లో సత్తా చాటామని మా పార్టీలో ఒక వ్యక్తి ఒక పోస్టుకు రెండుసార్లు మాత్రమే అర్హుడు అవుతాడని త్వరలో జరగబోయే ఖమ్మం కార్పొరేషన్ ఎన్నికల్లో ఆదార్ పార్టీ పోటీ చేస్తుందని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో అంబుజ బుడ్డయ్య ఆల వెంకటేశ్వర్లు బూర సైదారావు నక్క అజయ్ కుమార్ పద్మశాలి మంద హరినాథ్ బాబు కే నాగమణి బిచ్చల బిక్షం ఉమా రాణి తల్లాడ వెంకన్న జెట్టి శ్రీనివాస్ ప్రేమ్ దయాల్ కంటి కేశవ ఊకే ముత్తయ్య సంజయ్, శ్రీకాంత్ గుగ్గిళ్ళ దివ్య మూర్తి సింధు యుగేందర్ వెంకటేష్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# నేడు ఎంపీడీవో కార్యాలయం నందు సర్పంచులకు సన్మాన కార్యక్రమం

మండల ప్రజా పరిషత్ అధ్యక్షురాలు ఆర్.రామాంజనమ్మ.

**తుగ్గలి:** మండల కేంద్రమైన తుగ్గలిలో గల స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయం నందు గ్రామ సర్పంచులకు బుధవారం రోజున ఉదయం 11 గంటలకు సన్మాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తుగ్గలి మండల ప్రజా పరిషత్ అధ్యక్షురాలు ఆర్.రామాంజనమ్మ తెలియజేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామ పంచాయతీలకు సంబంధించిన సర్పంచుల పదవీకాలం మరికొద్ది రోజులలో పూర్తవుతున్న సందర్భంగా వారు నిలిచి గెలిచి గ్రామ అభివృద్ధి కోసం కృషి చేసిన సేవలను గుర్తు చేసుకుంటూ మండల పరిధిలోని గల 23 గ్రామాల సర్పంచులకు తుగ్గలి ఎంపీడీవో విశ్వమోహన్,డిప్యూటీ ఎంపీడీవోలు శ్రీహరి,మారుతి ప్రసాద్ మరియు పంచాయతీ డెవలప్మెంట్ ఆఫీసర్ల ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆమె తెలియజేశారు.కావున ఈ సన్మాన కార్యక్రమానికి మండల పరిధిలోని గల అన్ని గ్రామాల సర్పంచులు పంచాయతీ డెవలప్మెంట్ ఆఫీసర్లు తప్పక హాజరు కావాలని ఎంపీపీ రామాంజనమ్మ తెలియజేశారు.

# తుంగభద్ర నదిపై మేలి గనూరు దగ్గర వరద కాలువ నిర్మించాలి

కుంభలూరు దగ్గర తుంగభద్ర నదిపై ఆగిపోయిన బ్రిడ్జిని నిర్మించాలి

**కౌతాళం:** ఈ సమావేశంలో రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కే మల్లయ్య మాట్లాడుతూ మన మండలంలో ఈ సంవత్సరం అధిక వర్షాల వల్ల రైతులు వేసిన పంటలు పత్తి ,మిరప, వేరుశనగ, ఉ ల్లి ,తదితర పంటలు నేలపాలై, రైతులు పెట్టిన పెట్టు బడులురకా ఇతర ప్రాంతాలకు వలసలు ఈ సంవత్సరం పెరిగిపోయినాయని పేర్కొన్నారు.గతంలో మన మండలంలో ఎల్ఎల్సీ నీళ్ళు పుష్కలంగా రైతులకు సాగునీరు అందేది. రైతులు పిల్లాపాపలతో గ్రామాల్లో సంతోషంగా ఉండేవారు కాలానుగుణంగా కాలువ నీరు చివరి ఆయకట్టుకు అందక రైతులు ఆ భూముల్లో వర్షాధార మీద ఆధారపడి పంటలు పండిస్తున్నారు.కరువు వలసలు నివారణ కొరకు రైతులకు ప్రత్యామ్నాయంగా తుంగభద్ర నదిపై వరద కాలువ నిర్మిస్తే కర్నూలు జిల్లా పశ్చిమ ప్రాంతం సస్యశ్యామలమవుతుందని రిటైర్డ్ చీఫ్ ఇంజనీర్ కీర్తిశేషులు సుబ్బారాయుడు గతంలో అనేకసార్లు ప్రభుత్వాలు దృష్టికి తీసుకుపోయిన ఈ ప్రభుత్వాలకు చీమకుట్టినట్లయినా లేదని వారు అన్నారు. రైతు సంఘం గా అనేకసార్లు ఆందోళనలు, ధర్నాలు ,పాదయాత్రలు చేసి రాజకీయ నాయకులకు, నీటిపారుదల మంత్రులకు, అధికారులకు, ముఖ్యమంత్రులకు చెప్పిన ఈ ప్రభుత్వాలకు చెవికి ఎక్కడం లేదని ఆయన అన్నారు.ప్రస్తుతం తెలుగుదేశం మండల నాయకులు, నియోజకవర్గం ఇన్చార్జిలు, జిల్లా నాయకులు మండల ప్రజలను దృష్టిలో ఉంచుకొని వరద కాలువ నిర్మించి ఈ ప్రాంతంలో వలసలు, కరువు, ఆత్మహత్యలు నివారించి మండల ప్రజలకు సాగునీరు అందించి కాపాడాలని నాయకులకు, అధికారులకు కోరారు.ఈ కార్యక్రమంలో రైతు సంఘం మండల కార్యదర్శి బి. ఈరన్న రైతు సంఘం మండల నాయకులు హనుమంతు, నారాయణ, కేశవ స్వామి, నరసప్ప, రామలింగా ,వీరేష్ తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు..

నిరుపేదలకు సొంతింటి కలను సాకారం చేయడమే మా లక్ష్యం

లబ్ధిదారులందరూ సద్వినియోగం చేసుకోవాలి..పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి





**పటాన్చెరు, మార్చి 24,ప్రభాత సూర్య :** పటాన్చెరు నియోజకవర్గ పరిధిలో అర్హులైన ప్రతి ఒక్కరికి సొంతింటి కలను సాకారం చేయడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని స్థానిక శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. ఇస్నాపూర్ మున్సిపల్ పరిధిలోని లకడారం గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల పథకం లబ్ధిదారులకు ప్రొసిడింగ్ పత్రాలతో పాటు.. గృహ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇల్లు లేని నిరుపేదలకు సొంత స్థలం ఉంటే ఐదు లక్షల రూపాయల ఆర్థిక సహాయం అందిస్తూ సొంతింటిని నిర్మించడమే ఇందిరమ్మ ఇళ్ల పథకం లక్ష్యమని తెలిపారు. నియోజకవర్గం వ్యాప్తంగా 3500 ఇల్లు మంజూరు అయ్యాయని తెలిపారు. ప్రజా పాలనలో దరఖాస్తు చేసుకున్న వారిలో అర్హులైన వారిని గుర్తించి లబ్ధిదారులను ఎంపిక చేయడం జరిగిందని తెలిపారు. పూర్తి పారదర్శకతతో రాజకీయాలకు అతీతంగా అర్హులకే వీటిని కేటాయించడం జరిగిందని స్పష్టం చేశారు. ప్రభుత్వం అందిస్తున్న ఆర్థిక సహాయాన్ని దుర్వినియోగం చేయకుండా ఇళ్లను నిర్మించుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఇళ్ల కోసం దళారులను ఆశ్రయించి మోసపోవద్దని కోరారు. ఇళ్ల నిర్మాణ దశకు అనుగుణంగా నిధులు విడుదల అవుతాయని తెలిపారు. నియోజకవర్గ పరిధిలో ఇల్లు లేని కుటుంబాలు వేల సంఖ్యలో ఉన్నాయని.. ఇందుకు అనుగుణంగా ఇళ్ల కేటాయింపును పెంచాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ సుమలత, మున్సిపల్ కమిషనర్ వెంకట కిషన్, స్థానిక కౌన్సిలర్లు, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# గోవిందాపురం (ఎల్) హైస్కూల్ లో స్టెమ్ సెంటర్ ప్రారంభం

గ్రామీణ విద్యార్థుల్లో శాస్త్ర విప్లవానికి శ్రీకారం

గ్రామీణ విద్యార్థుల్లో శాస్త్రీయ ఆలోచనలకు కొత్త దిశగా అడుగులు





**ఖమ్మం( ప్రభాత సూర్య ప్రతినిధి ):** చైల్డ్ రైట్స్ అండ్ యు సంస్థ ఆధ్వర్యంలో పాఠశాలలో బోనకల్ మండలం గోవిందాపురం ఎల్ గ్రామం లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో స్టెమ్ సెంటర్ ప్రారంభోత్సవం మరియు సైన్స్ ఫెయిర్ ఎగ్జిబిషన్ ను ఘనంగా నిర్వహించారు.అదే వేదికగా విద్యార్థుల ప్రతిభను ప్రతిబింబించేలా అద్భుతమైన సైన్స్ ఫెయిర్ నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ప్రారంభించిన జిల్లా సైన్స్ అధికారి రచ్చా శ్రీనివాసరావు ప్రారంభించి మాట్లాడుతూ పుస్తకాలకే పరిమితం కాకుండా ప్రాక్టికల్ లెర్నింగ్ ద్వారానే నిజమైన విజ్ఞానం వస్తుంది.ఈ స్టెమ్ సెంటర్ వలన గ్రామీణ విద్యార్థుల భవిష్యత్తును మార్చే శక్తి కలుగుతుంది అని అన్నారు.ఈ సైన్స్ ఫెయిర్‌లో విద్యార్థులు రూపొందించిన రోబోటిక్స్ మోడల్స్ పర్యావరణ ప్రాజెక్టులు ఎలక్ట్రానిక్ మరియు ఎలక్ట్రికల్ మోడల్స్ వాతావరణ మార్పులకు సంబంధించినవి మానవ శరీర నిర్మాణానికి సంబంధిం చిన ప్రాజెక్టులు వ్యవసాయ పరికరాలకు సంబంధించిన ప్రాజెక్టులు సైన్స్ ఎక్స్‌పెరిమెంట్స్ సందర్శకులను ఆకట్టుకున్నాయి. చిన్నారుల ఆలోచనల్లోని పెద్ద ఆవిష్కరణలు అందరినీ ఆశ్చర్యపరిచాయి. తదనంతరం చైల్డ్ రైట్స్ అండ్ యు సంస్థ సహకారంతో పాఠశాలలో ఏర్పాటుచేసిన స్టెమ్ సెంటర్ ను గ్రామ సర్పంచ్ మందా కరుణ జిల్లా సైన్స్ అధికారి శ్రీనివాసరావు మండల విద్యాశాఖ అధికారి దామాల పుల్లయ్య స్కూల్ ప్రధానోపాధ్యాయురాలు ప్రభావతి గ్రామ ఉప సర్పంచ్ కారంగుల చంద్రయ్య గ్రామ కార్యదర్శి మురళి అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ ధనమ్మ తదితరులు కలిసి ప్రారంభించారు. అనంతరం జరిగిన సభలో వారు మాట్లాడుతూ "గ్రామీణ విద్యార్థులకు కూడా నగర స్థాయి అవకాశాలు కల్పించడమే లక్ష్యం గా ఈ స్టెమ్ సెంటర్ వారికి కొత్త ప్రపంచాన్ని పరిచయం చేస్తుంది అని తెలిపారు.ఈ సైన్స్ ఫెయిర్ ద్వారా విద్యార్థులు తమ ఆలోచనలు పరిశోధనలు ప్రజలతో పంచుకోవడం ద్వారా వారి సామాజిక మరియు సృజనాత్మక అభివృద్ధికి తోడ్పడుతుందని అన్నారు.అదే విధంగా స్టెమ్ (సైన్స్ టెక్నాలజీ ఇంజనీరింగ్ మాథమాటిక్స్) విద్య ద్వారా విద్యార్థుల్లో సమస్య పరిష్కార నైపుణ్యాలు క్రిటికల్ థింకింగ్ మరియు ఆవిష్కరణ భావన పెరుగుతాయని తెలిపారు.ఇలాంటి కార్యక్రమాల ద్వారా గ్రామీణ విద్యార్థులకు ఆధునిక విద్యా అవకాశాలు చేరువ కావడంతో పాటు భవిష్యత్తులో శాస్త్రవేత్తలు ఇంజనీర్లు సాంకేతిక నిపుణులుగా ఎదగడానికి బాటలు వేయబడుతాయని వారు ఆకాంక్షించారు.ప్రభుత్వ ఉన్నత పాఠశాలల విద్యార్థులలో శాస్త్రీయ దృక్పథం సృజనాత్మకత మరియు సాంకేతిక నైపుణ్యాలను పెంపొందించడానికి ఇలాంటి స్టెమ్ సెంటర్ లు దోహద పడతాయని ఈ స్టెమ్ సెంటర్ ఏర్పాటుచేసిన చైల్డ్ రైట్స్ అండ్ యు సంస్థను వక్తలు ప్రత్యేకంగా అభినందించారు . పిల్లలచే నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.ఉత్తమ ప్రాజెక్టులకు బహుమతులు అందజేసి విద్యార్థులను అభినందిం చారు.ఈ కార్యక్రమంలో తల్లిదండ్రులు ఉపాధ్యాయులు రిసోర్స్ పర్సన్ ఉమా శంకర్ క్రై సంస్థ ప్రతినిధులు విజయ్ కుమార్ సురేష్ రేణుక కార్తీక్ కరుణ అరుణ నరసమ్మ గురవమ్మ రాణి లాల్ బి ఉష మౌనిక గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై విద్యార్థులను ప్రోత్సహించారు.

# జాబ్ క్యాలెండర్ పై షర్మిళ తీవ్ర విమర్శలు

విజయవాడ, మార్చి 24: ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల, రాష్ట్ర ప్రభుత్వం ఉగాది నాడు విడుదల చేసిన జాబ్ క్యాలెండర్‌పై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. కొండంత రాగం తీసి కూసింత పాట పాడినట్లుగా ఈ క్యాలెండర్ ఉందని, ఇది యువతను మోసం చేయడమేనని ఆమె ఆరోపించారు. జాబ్ క్యాలెండర్ పేరుతో నిరుద్యోగులను నిరాశపరిచారని అన్నారురాష్ట్రవ్యాప్తంగా 1.80 లక్షల ప్రభుత్వ ఉద్యోగాలు ఖాళీగా ఉంటే, కేవలం 10 వేల పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ ఇవ్వడం యువతకు అన్యాయం చేయడమేనని షర్మిల పేర్కొన్నారు. ప్రభుత్వం విడుదల చేసిన క్యాలెండర్ చూసి అంతా తుస్సుమనిపించిందని వ్యాఖ్యానించారు. రాష్ట్రంలోని ఉద్యోగాల భర్తీపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వెంటనే ఒక శ్వేతపత్రం విడుదల చేయాలని ఆమె డిమాండ్ చేశారు. వాస్తవ ఖాళీలు ఎన్ని, వాటిని ఎప్పటిలోగా భర్తీ చేస్తారో స్పష్టత ఇవ్వాలని కోరారు. దీంతోపాటు, గ్రూప్స్ పరీక్షలకు సిద్ధమవుతున్న అభ్యర్థుల వయోపరిమితిని 47 ఏళ్లకు పెంచాలని కూడా ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు.

**షర్మిళపై రాచమల్లు ఫైర్...**

వైసీపీ అధినేత జగన్ ను టార్గెట్ చేస్తూ ఏపీ కాంగ్రెస్ చీఫ్ షర్మిల చేస్తున్న విమర్శలపై వైసీపీ మాజీ ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి నిప్పులు చెరిగారు. వివేకానంద రెడ్డి మరణం తర్వాత అది 'గుండెపోటు' అని ప్రచారం చేయడంలో జగన్ హస్తం ఉందన్న ఆరోపణలను ఆయన తీవ్రంగా ఖండించారు.వివేకా మరణించిన సమయంలో అది గుండెపోటు అని కేవలం సాక్షిలోనే కాదు, 'ఎల్లో మీడియా'లో కూడా వార్తలు వచ్చాయని రాచమల్లు గుర్తు చేశారు. ఎల్లో మీడియా గురించి షర్మిల ఎందుకు మాట్లాడటం లేదని ఆయన నిలదీశారు. వివేకా మరణం గురించి ఆయన బావమరిది శివప్రకాశ్ రెడ్డి అందరికీ ఫోన్ చేసి చెప్పారని, ఆ తర్వాతే మీడియాలో వార్తలు వచ్చాయని వివరించారు.సంస్కారం, కుటుంబ గౌరవం కోసమే జగన్ ఇప్పటికీ ఈ అంశాలపై మౌనంగా ఉన్నారని, అది ఆయన చేతకానితనం కాదని రాచమల్లు పేర్కొన్నారు. దమ్ము, ధైర్యానికి కేరాఫ్ అడ్రస్ జగన్ అని ఆయన కొనియాడారు.




# రూ.1234తో రీఛార్జ్.. 336 రోజుల వ్యాలిడిటీ!

టెలికాం కంపెనీలు ఎప్పటికప్పుడు కొత్త రీఛార్జ్ ప్లాన్స్ ప్రకటిస్తూనే ఉన్నాయి. ఇందులో భాగంగానే రిలయన్స్ జియో 336 రోజుల వ్యాలిడిటీతో ఓ రీఛార్జ్ ప్లాన్ తీసుకొచ్చింది. దీనికి సంబంధించిన మరిన్ని వివరాలు ఈ కథనంలో వివరంగా తెలుసుకుందాం. సంవత్సరం పొడవునా ఫోన్‌ను యాక్టివ్‌గా ఉంచుకోవాలనుకునే వారికి రిలయన్స్ జియో రూ.1234 ప్లాన్ ఒక అద్భుతమైన వరం. ఈ ప్లాన్ 336 రోజుల బలమైన వ్యాలిడిటీని అందిస్తుంది. అంటే.. మీరు ఒక్కసారి రీఛార్జ్ చేస్తే, సుమారు 11 నెలల వరకు మళ్లీ స్టోర్‌కు వెళ్లడం గానీ, ఆన్‌లైన్ చెల్లింపు చేయడం గానీ అవసరం ఉండదు. కేవలం కాలింగ్ కోసం మాత్రమే ఫోన్ వాడే వాళ్లకు ఇది మంచి ఎంపిక. ప్రయోజనాల విషయానికి వస్తే.. ఈ ప్లాన్ వినియోగదారులకు రోజుకు 0.5 +దీ హై-స్పీడ్ డేటాను అందిస్తుంది. మొత్తం 336 రోజులలో, మీకు 168 +దీ డేటా యాక్సెస్ లభిస్తుంది. డేటా అయిపోయిన తర్వాత, మీ ఇంటర్నెట్ వేగం 64ఎఎజూంకి పడిపోతుంది, కానీ మీ కనెక్షన్ మాత్రం బలంగానే ఉంటుంది. అదనంగా.. మీకు ఏ నెట్‌వర్క్‌కైనా అపరిమిత వాయిస్ కాలింగ్, ప్రతి 28 రోజులకు 300 ఉచిత ూమీ సందేశాలు లభిస్తాయి. వినోదం కోసం, జియోసావన్, జియోటీవీకి ఉన్న ప్రత్యేక సబ్‌స్క్రిప్షన్ ఈ ప్యాక్‌ను పొందవచ్చు. గమనించాల్సిన విషయం ఏమిటంటే.. జియో అందిస్తున్న రూ.1234 అద్భుతమైన ఆఫర్ స్మార్ట్‌ఫోన్ వినియోగదారులకు అందుబాటులో లేదు. ఇది ప్రత్యేకంగా కంపెనీ అందిస్తున్న సరసమైన జియో భారత్ ఫోన్‌ను ఉపయోగించే కస్టమర్ల కోసం మాత్రమే.

## సెల్ఫ్ డ్రైవింగ్ స్కూటర్.. చైనా సరికొత్త ఆవిష్కరణ



ఇప్పటివరకు చాలామంది సెల్ఫ్ డ్రైవింగ్ కార్ల గురించి వినే ఉంటారు. ఎప్పుడైనా సెల్ఫ్ డ్రైవింగ్ టూవీలర్స్ గురించి విన్నారా?, గతంలో దీనికి సంబంధించిన కొన్ని వార్తలు సోషల్ మీడియాలో వైరల్ అయినప్పటికీ.. ఇప్పటివరకు ఈ తరహా స్కూటర్లు లాంచ్ కాలేదు. అయితే ఇప్పుడు చైనాకు చెందిన ఒక కంపెనీ సెల్ఫ్ డ్రైవింగ్ స్కూటర్ లాంచ్ కోసం సిద్ధమైంది. చైనా కంపెనీ లాంచ్ చేయనున్న సెల్ఫ్ డ్రైవింగ్ స్కూటర్ టెస్టింగ్ కూడా మొదలైంది. దీనికి సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఇందులో ఒక స్కూటర్ తనకు తానుగా ముందుకు వెళ్లడం చూడవచ్చు. ఇది ఎలక్ట్రిక్ మోడల్ అని తెలుస్తోంది. కాగా దీనికి సంబంధించిన చాలా వివరాలు అధికారికంగా వెల్లడి కాలేదు. ఆటోమొబైల్ మార్కెట్లో అగ్రగామిగా ముందుకు సాగుతున్న చైనా.. ఎప్పటికప్పుడు కొత్త ఉత్పత్తులను లాంచ్ చేయడానికి పూనుకుంటూనే ఉంది. ఇందులో భాగంగానే లెక్కకు మించిన కొత్త మోడల్స్ విఫణిలో లాంచ్ అవుతున్నాయి.

## మారనున్న పాన్ కార్డు రూల్స్.. కేంద్రం కఠిన నిబంధనలు!





భారతదేశంలో పర్మనెంట్ అకౌంట్ నెంబర్ (ూూచీ) కోసం దరఖాస్తు చేసే విధానంలో.. 2026 ఏప్రిల్ 1 నుంచి కొత్త నిబంధనలు అమల్లోకి రానున్నాయి. ఇప్పటి వరకు కేవలం ఆధార్ కార్డును ఉపయోగించి.. పాన్ కార్డుకు అప్లై చేసుకునే అవకాశం ఉండేది. అయితే మార్చి 31 తరువాత అదనంగా గుర్తింపుకు సంబంధించిన డాక్యుమెంట్స్ కూడా ఇవ్వాల్సి ఉంటుంది. ఈ కొత్త నియమాల ప్రకారం.. ూూచీ కోసం దరఖాస్తు చేసే ప్రతి వ్యక్తి ఆధార్‌తో పాటు మరో గుర్తింపు కార్డును తప్పనిసరిగా సమర్పించాలి. ఇందులో బర్త్ సర్టిఫికేట్, ఓటర్ ఐడీ కార్డు, పాస్‌పోర్ట్, డ్రైవింగ్ లైసెన్స్, పదో తరగతి సర్టిఫికేట్ లేదా మేజిస్ట్రేట్ ఇచ్చే అఫిడవిట్ వంటి పత్రాలు ఉన్నాయి. ఇది ఇప్పటి వరకు ఉన్న సరళమైన విధానం కంటే కాస్త కఠినమైన ధృవీకరణ ప్రక్రియగా మారనుంది. కొత్త ఆర్థిక సంవత్సరం నుంచి.. ూూచీ కార్డులో ఉన్న పేరు, ఆధార్ కార్డులో ఉన్న పేరుతో పూర్తిగా సరిపోవాలి. ఇంతకు ముందు చిన్న మార్పులు లేదా వేరియేషన్లు ఉన్నా పెద్దగా సమస్య ఉండేది కాదు. కానీ ఏప్రిల్ నుంచి అలాంటి అసమానతలకు అవకాశం ఉండదు. ఇది వ్యక్తుల గుర్తింపు వివరాలను మరింత ఖచ్చితంగా నమోదు చేయడానికి తీసుకున్న చర్యలలో భాగం అని తెలుస్తోంది.ఇటీవల కాలంలో ఈ పాన్ డౌన్‌లోడ్ పేరుతో చాలా మోసాలు జరుగుతున్నాయి. సెకన్ల వ్యవధిలో పాన్ డౌన్‌లోడ్ చేసుకోండంటూ.. కొందరు సైబర్ నేరగాళ్లు కొన్ని లింక్స్ పంపిస్తున్నారు. ఆ లింక్స్ నమ్మి ఓపెన్ చేయాలని చూస్తే యూజర్లు మోసపోతారు. అలాంటి మోసాలకు చెక్ పెట్టడంలో భాగంగానే.. కేంద్రం కొత్త డాక్యుమెంట్స్ కూడా అందించాలని ధ్రువీకరించింది.

# రూ.3 లక్షలకి ఆర్డర్‌పెడితే.. వాషింగ్ పౌడర్ వచ్చింది!




ఆన్‌లైన్ షాపింగ్‌లో లెక్కకు మించిన మోసాలు చాలానే వెలుగులోకి వచ్చాయి. అలాంటిదే ఇప్పుడు మరోమారు తాజాగా తెరపైకి వచ్చింది. దీనికి సంబంధించిన ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. స్వగత్ నాయక్ అనే వ్యక్తి తన స్టార్టప్ కోసం సుమారు రూ. 2.9 లక్షల విలువ గల హైఎండ్ గ్రాఫిక్స్ కార్డ్ ఆర్డర్ చేశారు. కానీ డెలివరీ వచ్చిన తర్వాత అతను ప్యాకెట్‌ను ఓపెన్ చేసి చూడగా అందులో గ్రాఫిక్స్ కార్డ్ బదులుగా 1 కేజీ డిటర్జెంట్ పౌడర్ ఉండటం చూసి షాకయ్యారు. 'ఫుల్‌ఫిల్డ్ బై అమెజాన్' (ఖీదీూ) పద్ధతిలో డెలివరీ జరిగింది. అంటే దీనిని అమెజాన్ గోదాములో నిల్వ చేసి నేరుగా అక్కడి నుంచే రవాణా చేశారని స్వగత్ వెల్లడించారు. సాధారణంగా ఇలాంటి ఆర్డర్లకు ఎక్కువ నమ్మకం ఉంటుంది, ఎందుకంటే కంపెనీ స్వయంగా స్టోర్ చేసి ఆర్డర్ చేసుకున్నవారికి డెలివరీ చేస్తుంది. డెలివరీ ప్యాకేజింగ్‌పై అనుమానాస్పద లక్షణాలు కనిపించినట్లు స్వగత్ పేర్కొన్నారు. తయారీదారు పెట్టిన అసలు సీల్ కోసి మళ్లీ టేప్ చేశారు, అలాగే నకిలీ బార్‌కోడ్ కూడా అతికించారని అన్నారు. అదే విధంగా, ప్యాకెట్‌పై ఉన్న షిప్పింగ్ లేబుల్‌లో బరువు 1.56 కేజీలుగా చూపించారు. కానీ ఒక అసలు ాఞ 5090 గ్రాఫిక్స్ కార్డ్ ప్యాకేజింగ్‌తో కలిపి సుమారు 3 కిలోల వరకు ఉంటుంది. ఇవన్నీ గమనించిన స్వగత్ నాయక్, ఇది స్పష్టంగా మోసం అని పేర్కొన్నాడు. అతను తన అన్‌బాక్సింగ్ వీడియోను సోషల్ మీడియాలో పోస్ట్ చేసి ఈ విషయాన్ని బయట పెట్టాడు. ఇంకా ఆశ్చర్యకరమైన విషయం ఏమిటంటే, అతను అమెజాన్ కస్టమర్ సపోర్ట్‌ను సంప్రదించినప్పటికీ, కేవలం 15 నిమిషాల్లోనే అతని కంప్లైంట్‌ను మూసివేశారు. ప్రస్తుతం కంపెనీ రీఫండ్ ఇవ్వడానికి నిరాకరిస్తోంది. ఇది వినియోగదారుల హక్కులు, ఆన్‌లైన్ షాపింగ్ భద్రతపై ప్రశ్నలు లేవనెత్తుతోంది. ప్రస్తుతం ఈ సంఘటన సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. నెటిజన్లు తమదైన రీతిలో స్పందిస్తున్నారు. కొంతమంది సోషల్ మీడియా వినియోగదారులు ఆన్‌లైన్ రిటైలర్లతో తమకు ఎదురైన ఇలాంటి చేదు అనుభవాలనే పంచుకోగా, మరికొందరు నాయక్ వాదనలను ప్రశ్నిస్తూ, ఆ అన్‌బాక్సింగ్ వీడియోను మార్ఫింగ్ చేసి ఉండవచ్చని పేర్కొన్నారు.


# పడిపోయిన బంగారం ధరలు.. రూ.2,940 తగ్గిన గోల్డ్.. భారీగా తగ్గిన వెండి



దేశంలో బంగారం ధరలు వరుసగా తగ్గుముఖం పడుతున్నాయి. హైదరాబాద్‌లో 10 గ్రాముల 24 క్యారెట్ల బంగారం ధర రూ.1,40,350గా ఉంది. ఇంతకుముందు రోజు రూ.14,32,90 ఉంది. అంటే ఒక్క రోజులోనే రూ.2,940 వరకు తగ్గింది. ఇరాన్‌పై దాడులను నిలిపివేస్తామంటూ అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ప్రకటించడం, రూపాయి విలువ తగ్గడం, డాలర్ బలపడటం వంటి కారణాలు బంగారం ధరలపై తీవ్ర ప్రభావం చూపాయి. సాధారణంగా డాలర్ విలువ పెరిగితే బంగారం ధరలు తగ్గుతాయి. దే సమయంలో వెండి ధరలు కూడా భారీగా పతనమవుతున్నాయి. ఈ నెలలోనే బంగారం ధరలు దాదాపు 19.52 శాతం పడిపోయాయి. 1975 తర్వాత ఒక నెలలో ఈ స్థాయిలో బంగారం ధరలు పతనమవ్వడం ఇదే మొదటిసారి అని మార్కెట్ నిపుణులు చెబుతున్నారు. ప్రస్తుతం అంతర్జాతీయ మార్కెట్‌లో ఒక ఔన్స్ బంగారం ధర సుమారు 4,263 డాలర్ల వద్ద కొనసాగుతోంది. ప్రస్తుతం వివిధ మార్కెట్లలో బంగారం, వెండి ధరలు ఈ విధంగా ఉన్నాయి. హైదరాబాద్‌లో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,40,350, 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,27,777, 18 క్యారెట్ల బంగారం ధర రూ.1,04,544గా ఉంది.ఇక చెన్నైలో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ. 14,1820, 22 క్యారెట్ల ధర రూ. 1,30,000, 18 క్యారెట్ల ధర రూ. 10,82,00, ముంబైలో ముంబై.. 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ. 14,0350, 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ. 12,8650, 18 క్యారెట్ల బంగానం ధర రూ. 10,5260, బెంగళూరులో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ. 14,0350, 22 క్యారెట్ల బంగారం ధర రూ. 12,8650, 18 క్యారెట్ల బంగారం ధర రూ. 10,526, విజయవాడలో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.14,0350, 22 క్యారెట్ల బంగారం ధర రూ.12,86,50, 18 క్యారెట్లు బంగారం ధర రూ10,52,60. వెండి కిలో ధర రూ.2,18,348గా ఉంది. నిన్నటితో పోలిస్తే దాదాపు 3.03 శాతం పతనమైంది.

# తికమకపెట్టే ప్రశ్నలకు ఏఐ స్కోర్ ఎంతంటే..

## 'హ్యూమనిటీస్ లాస్ట్ ఎగ్జామ్'ను అధిగమించగలదా?




కృత్రిమ మేధ (ఏఐ) అసాధ్యాలను సుసాధ్యం చేస్తోంది. ఒకప్పుడు క్లిష్టంగా భావించిన మ్యాసివ్ మల్టీ టాస్కింగ్ ల్యాంగ్వేజ్ అండర్‌స్టాండింగ్(ఎంఎంఎల్‌యూ) వంటి పరీక్షల్లో 90 శాతానికి పైగా స్కోరు సాధించి మనుషుల మేధస్సును సవాలు చేస్తోంది. అయితే, ఏఐ సామర్థ్యాన్ని కొలిచే పాత కొలమానాలు సరిపోవని భావించిన శాస్త్రవేత్తలు దానికి అత్యంత కఠినమైన పరీక్షలు సిద్ధం చేశారు. అదే 'హ్యూమనిటీస్ లాస్ట్ ఎగ్జామ్(హెచ్‌ఎల్‌ఈ). ఎంఎంఎల్‌యూ అనేది ఏఐ మోడల్స్ తెలివితేటలను, విజ్ఞానాన్ని, సమస్య పరిష్కార సామర్థ్యాన్ని కొలవడానికి ఉపయోగించే ఒక అత్యంత ప్రజాదరణ పొందిన బెంచ్‌మార్క్ పరీక్ష. ప్రస్తుతం టెక్ ప్రపంచంలో హాట్ టాపిక్‌గా మారిన హెచ్‌ఎల్‌ఈ పరీక్ష వివరాలు, ఏఐ మోడల్స్ పనితీరుపై కథనం. ప్రపంచ వ్యాప్తంగా 50 దేశాలకు చెందిన 500 సంస్థల నుంచి దాదాపు 1,000 మంది నిపుణులు సిద్ధం చేసిన 2,500 ప్రశ్నల సమాహారమే ఈ హెచ్‌ఎల్‌ఈ. సెంటర్ ఫర్ ఏఐ సేఫ్టీ, స్కేల్ ఏఐ పరిశోధకులు దీన్ని రూపొందించారు. ఏఐ మోడల్స్‌లోని లోపాలను ఎత్తిచూపడం, వాటి అసలు సామర్థ్యాన్ని పరీక్షించడం దీని లక్ష్యం. 100కు పైగా విభాగాల్లోని నిపుణులు పంపిన ప్రతి ప్రశ్న ప్రస్తుత ఏఐ మోడల్స్‌ను ఓడించడమే కాకుండా ఇద్దరు నిపుణుల సమీక్షను దాటాల్సి ఉంటుంది. ఈ ప్రశ్నలు ఎంత కఠినంగా ఉన్నాయంటే ఆయా రంగాల్లోని నిపుణుల మధ్యే 15.4% నుంచి 18% వరకు భిన్నాభిప్రాయాలు వ్యక్తమయ్యాయి. అంటే, ఏ ఒక్క మనిషి కూడా అన్ని ప్రశ్నలకు సమాధానం చెప్పడం అసాధ్యం. ఈ పరీక్షలో బయటపడిన ప్రధాన లోపం 'కాలిబ్రేషన్ ఎర్రర్'. సమాధానం తప్పు అని తెలిసినా ఏఐ మోడల్స్ అది 100% సరైనదని మొండిగా వాదిస్తున్నాయి. ఇది భవిష్యత్తులో వైద్య రంగం లేదా ఆర్థిక రంగంలో ఏఐని వాడేటప్పుడు తీవ్రమైన ప్రమాదాలకు దారితీయవచ్చు. 'ఒక తప్పు సమాధానాన్ని తప్పు అని ఏఐ గుర్తించలేక పోవడం అనేది సాంకేతిక లోపం కాదు, ప్రస్తుత ఏఐ డిజైన్ లోనే ఉన్న ఒక నిర్మాణాత్మక సమస్య' అని నిపుణులు చెబుతున్నారు.

ఏఐ సామర్థ్యం ఎంత వేగంగా పెరుగుతుందంటే దాన్ని కొలిచే 'యార్డ్‌స్టిక్' కూడా సరిపోవడం లేదు. అందుకే పరిశోధకులు 'హెచ్‌ఎల్‌ఈ రోలింగ్' పేరుతో నిరంతరం అప్‌డేట్ అయ్యే డైనమిక్ టెస్టింగ్ విధానాన్ని ప్రకటించారు. ఇందులో అత్యుత్తమ స్కోరు సాధించినంత మాత్రాన దానికి జనరల్ ఇంటెలిజెన్స్ వచ్చినట్లు కాదని, కేవలం అకడమిక్ ప్రశ్నల్లో నిపుణత సాధించినట్లేనని శాస్త్రవేత్తలు స్పష్టం చేస్తున్నారు. ఏది ఏమైనా మనిషి సృష్టించిన పరీక్షను మనిషి కంటే వేగంగా ఏఐ ఛేదిస్తుండటం విశేషం.

# ఒక్క యాక్సిడెంట్.. 1.32 లక్షల కార్లు రీకాల్

దక్షిణ కొరియాకు చెందిన ప్రముఖ వాహన తయారీ సంస్థ హ్యుందాయ్ మోటార్స్ సంచలన నిర్ణయం తీసుకుంది. తమ పాపులర్ ఎస్‌యూవీ 'పాలిసేడ్' (2026 మోడల్) విక్రయాలను తక్షణమే నిలిపివేస్తూ (స్టాప్-సేల్) ఆదేశాలు జారీ చేసింది. ఒక చిన్నారి ప్రాణం పోవడానికి కారణమైన సాంకేతిక లోపం వెలుగుచూడటంతో, ప్రపంచవ్యాప్తంగా సుమారు 1.32 లక్షల వాహనాలను రీకాల్ చేస్తున్నట్లు కంపెనీ ప్రకటించింది.నివేదికల ప్రకారం.. పాలిసేడ్ కారులోని మూడవ వరుసపవర్ సీటు మధ్యలో చిక్కుకుపోవడంతో రెండేళ్ల చిన్నారి మృతి చెందింది. సాధారణంగా ఇలాంటి ప్రమాదాలు జరగకుండా కార్లలో 'యాంటీ-పించ్' (ూత్ఱ-ూఱఅష్త్ర) ఫీచర్ ఉంటుంది. సీటు ఫోల్డ్ అవుతున్నప్పుడు లేదా జరుగుతున్నప్పుడు ఏదైనా అడ్డంకి (వ్యక్తులు లేదా వస్తువులు) తగిలితే ఈ సెన్సార్ వెంటనే గుర్తించి ఆగిపోవాలి. అయితే, ఈ మోడల్‌లో ఆ సెన్సార్ సరిగ్గా పనిచేయకపోవడమే ప్రమాదానికి కారణమని తెలుస్తోంది.హ్యుందాయ్ స్వచ్ఛందంగా చేపట్టిన ఈ రీకాల్ పరిధిలోకి 2026 హ్యుందాయ్ పాలిసేడ్ 'లిమిటెడ్', 'కాలిగ్రఫీ' ట్రిమ్స్ వస్తాయి. ఉత్తర అమెరికా, కెనడాలలో 68,500 వాహనాలు, ప్రపంచవ్యాప్తంగా 1,32,000 వాహనాలను కంపెనీ రీకాల్ చేసింది.నేషనల్ హైవే ట్రాఫిక్ సేఫ్టీ అడ్మినిస్ట్రేషన్‌కు సమర్పించిన పత్రాల ప్రకారం.. రెండో, మూడో వరుస సీట్లను పవర్-ఫోల్డ్ చేసేటప్పుడు లేదా వన్-టచ్ టిల్ట్-అండ్-స్లైడ్ ఫీచర్ వాడుతున్నప్పుడు సెన్సార్లు ప్రయాణికులను గుర్తించడంలో విఫలమవుతున్నాయి.

# జీవన్‌రెడ్డితో ఫలించని పిసిసీ చీఫ్ దౌత్యం

సమావేశమయ్యారు. ఈ సమావేశం అనంతరం జీవన్ రెడ్డి మాట్లాడుతూ.. రాజకీయాల్లో తనది పూలబాట కాదని.. ముళ్ల బాట అని స్పష్టం చేశారు. పీసీసీ చీఫ్ కాబట్టి రేవంత్ రెడ్డికి ముఖ్యమంత్రి, సీఎల్పీ లీడర్ కాబట్టి భట్టి విక్రమార్కకు డిప్యూటీ సీఎం పదవి ఇచ్చారన్నారు. కానీ తాను శాసన మండలిలో నేతను అని ఈ సందర్భంగా జీవన్ రెడ్డి గుర్తు చేశారు. మరి తనకెందుకు అన్యాయం చేశారంటూ కాంగ్రెస్ అధిష్ఠానం పెద్దలను ఈ సందర్భంగా జీవన్ రెడ్డి సూటిగా ప్రశ్నించారు. పార్టీ ఫిరాయింపుల్లో మనకు బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ ఆదర్శం కాదు కదా? అంటూ కాంగ్రెస్ నేతలకు ఆయన చరకలంటించారు. పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ ఆలోచనలు ఏమిటి? మనం చేస్తున్నదేమిటంటూ రాష్ట్రంలోని పార్టీ నేతలను ఈ సందర్భంగా ఆయన సూటిగా నిలదీశారు. పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి కె.సి.వేణుగోపాల్ వంటి నేతలు ఇచ్చిన హామీ అమలు కాకపోతే పార్టీ ఎందుకంటూ జీవన్ రెడ్డి ఈ సందర్భంగా కొంత అసహనం వ్యక్తం చేశారు. అధిష్ఠానం తనను బుజ్జగించలేదని చెప్పారు. తాను పార్టీ వీడి వెళ్తున్నానని తెలిసి.. అలా వచ్చి వెళ్లారంటూ కాంగ్రెస్ ప్రతినిధుల రాకపై జీవన్ రెడ్డి స్పందించారు.కాంగ్రెస్ పార్టీని వీడొద్దని మాజీ మంత్రి జీవన్‌రెడ్డిని కోరామని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ తెలిపారు. జగిత్యాలలో జీవన్‌రెడ్డితో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, ఏఐసీసీ కార్యదర్శి సచిన్ సాకేవత్‌తో కలిసి ఆయన సమావేశమయ్యారు. సుదీర్ఘమైన రాజకీయ చరిత్ర, 43 ఏళ్ల అనుభవం ఉన్న నాయకుడు జీవన్‌రెడ్డి. ఆయన మాకు తండ్రిలాంటివారు. రాజకీయాల్లో ఆయన సీనియర్ నేత. జీవన్‌రెడ్డిని కొన్ని ఇబ్బందులకు గురయ్యారు. కాంగ్రెస్ పార్టీ ఆయన్ను వదలుకోదలచుకోలేదు. పార్టీ వీడే అంశంలో పునరాలోచన చేయాలని కోరాం అని మహేశ్‌కుమార్‌గౌడ్ తెలిపారు. జగిత్యాలలో జీవన్ రెడ్డితో పీసీసీ అధ్యక్షులు మహేష్ భేటీ ముగిసింది. పార్టీలో కొనసాగండి, పార్టీని వీడకండి. భవిష్యత్తుపై చర్చిద్దామని పీసీసీ చర్చలు జరిపారు. ఏఐసీసీ నాయకులు సైతం పార్టీలోనే కొనసాగాలని జీవన్ రెడ్డిని కోరారు. భేటీ అనంతరం మహేష్‌గౌడ్ మాట్లాడారు. 'జీవన్ రెడ్డి మా తండ్రి సమానులు. 43 ఏళ్ల సుదీర్ఘ రాజకీయ చరిత్ర ఆయనది. రాష్ట్రంలో అంతకన్నా సీనియర్ నాయకులు లేరు. గత అసెంబ్లీ ఎన్నికల్లో కొంత ఇబ్బంది పడ్డారు. ఈ వయసులోనూ ఇబ్బంది పడ్డారు. కొన్ని సార్లు రాజకీయంలో అనుకోని నిర్ణయాలు తీసుకోవాల్సి వస్తుంది. జీవన్‌రెడ్డి ఇబ్బందుల్లో ఉన్నారు కాబట్టి నా సూచనల మేరకు మంత్రి శ్రీధర్ బాబు వచ్చారు. నేను కూడా ఈ రోజుల కలిశాను. కాంగ్రెస్‌తో అనుబంధాన్ని తెంచొద్దని, మమ్మల్ని వీడొద్దని వారికి విన్నవించడం జరిగింది. కార్యకర్తల ఒత్తిడి తదితర కారణాల వల్ల వారు ఈ నిర్ణయం తీసుకుంది. వారు పార్టీలోనే ఉండాలని ఏఐసీసీ పట్టుబడుతోంది. నాకు జీవన్‌రెడ్డితో 1986 నుంచి పరిచయం. అప్పటి నుంచి మాకు రాజకీయంగా సలహాలు ఇచ్చారని తెలిపారు. జీవన్ రెడ్డి రాజీనామా చేయరు అనే ఆశతో ఇక్కడి నుంచి వెళ్తున్నామని మహేష్‌కుమార్ గౌడ్ చెప్పారు.అయితే వారు ఎలాంటి హామీ ఇవ్వలేక పోయారు. దీంతో ఆయనకు సూచనలు చేసి వెనుదిరిగారు. పార్టీ మారడామా లేదా అన్నది కూడా తన చేతిలో లేదని ఈ సందర్భంగా జీవన్ రెడ్డి వ్యాఖ్యానించారు. ఇప్పటికే శ్రీధర్ బాబు, అడ్లూరి లక్ష్మణ్‌లు ఓమారు జీవన్ రెడ్డితో భేటీ అయ్యారు. ఇక ఈ భేటీ అంనంతరం ఆసక్తికర సంఘటన చోటు చేసుకుంది. ఈ చర్చలు ఫలించలేదు. జీవన్‌రెడ్డి ఇంటిపై ఉన్న కాంగ్రెస్ ఫ్లెక్సీని అభిమానులు తొలగించారు. ఈ సందర్భంగా జీవన్‌రెడ్డి మీడియాతో మాట్లాడారు. ఇది పరిష్కారం లేని సమస్యగా మారింది.. సమస్యకు పరిష్కారం నా దగ్గర లేదు.. వారి దగ్గర కూడా లేదు. రేపు 10 గంటలకు కార్యకర్తలు అందరు భేటీ అవ్వండి. గార్డెన్‌కి రండి.. రేపు భవిష్యత్తు, పయనం ఎలా ఉంటుందో తెలియదు.. కాంగ్రెస్ పార్టీలో ఉండి స్వపక్షంతో యుద్ధం నేను చేయలేను. నేను నా నిర్ణయం రేపు ప్రకటించబోతున్న.. నా నిర్ణయం దైవ నిర్ణయంగా భావిస్తున్నా.' అని జీవన్‌రెడ్డి తెలిపారు. ఇక కాంగ్రెస్‌కు రేపు జీవన్‌రెడ్డి రాజీనామా చేయనున్నట్లు తెలుస్తోంది.

# ఇవి వాహనాలపై 20శాతం డిస్కౌంట్

రూ.1000 కోట్ల ఆదాయం నష్టమైనా ఈవీ వాహనాలు తీసుకొస్తున్నామని వివరించారు. మంగళవారం హైదరాబాద్‌లో మంత్రి పొన్నం ప్రభాకర్ విలేకర్లతో మాట్లాడుతూ.. కాలుష్యాన్ని నివారించాలనే ఉద్దేశ్యంతోనే ఈ కార్యక్రమాన్ని తీసుకొచ్చామన్నారు. తెలంగాణ ప్రభుత్వంలో పని చేస్తున్న ఉద్యోగులకు ఈవీ వాహనాలపై 20 శాతం డిస్కౌంట్ ఇస్తున్నామని ప్రకటించారు. తెలంగాణ కాలుష్య రహిత రాష్ట్రంగా ఉండాలని ప్రయత్నిస్తున్నామని.. అందుకోసం ఈ ప్రయత్నం తీసుకువచ్చామని మంత్రి పొన్నం తెలిపారు. ఈవీ ఆటోలతోపాటు బస్సులను సైతం తీసుకుని వస్తున్నామన్నారు. నగరాన్ని క్యూర్ చేయాలని ఈ కార్యక్రమం చేపట్టామని వివరించారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా తెలంగాణలో ఈవీ వాహనాలకు సబ్సిడీ ఇస్తున్నామని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. దేశంలోని వివిధ ప్రధాన నగరాలు.. తీవ్ర కాలుష్యంలో చిక్కుకున్న సంగతి తెలిసిందే. వాహనాల నుంచి వెలువడే కాలుష్యం వల్లే ఈ విధంగా తయారవుతున్నాయని ఇప్పటికే పలు అధ్యాయనాల ద్వారా వెల్లడైంది. ఈ నేపథ్యంలో వాహన కాలుష్యాన్ని అరికట్టేందుకు రేవంత్ రెడ్డి సర్కార్ ఈ నిర్ణయం తీసుకుంది. ప్రజా పాలన ప్రభుత్వం లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిరు ఢిల్లీ లాగ హైదరాబాద్ కాలుష్యం కావద్దని ఉద్దేశ్యంతో ఈవీ పాలసీ తీసుకొచ్చిందన్నారు. పర్యావరణ కాలుష్యాన్ని తగ్గించడానికి ప్రభుత్వం ఈవి పాలసీ తీసుకొచ్చింది..ఈవీ పాలసీ తో జీరో రోడ్ టాక్స్ ,జీరో రిజిస్టేషన్ టాక్స్ మినహాయింపు ఉంటుంది.. దాని ద్వారా దాదాపు వెయ్యి కోట్లు ప్రభుత్వం నష్టపోయిన ఈవీ పాలసీ నీ ప్రభుత్వం ప్రోత్సహిస్తుంది..ఈవి పాలసీ వచ్చిన తర్వాత ఎలక్ట్రిక్ర వాహనాల వినియోగం భారీగా పెరిగింది.. అందువల్ల ఇటీవల రవాణా శాఖ సమీక్షా సమావేశం లో ప్రభుత్వం ఉద్యోగులకు ప్రోత్సాహం ఇవ్వాలని తయారీ దారులను కోరడం జరిగింది.ప్రభుత్వ సంస్థలకు , హైర్ లేదా డిపా÷-టం÷-మెంట్ లు కొనుగోలు చేస్తే ఈవీ వాహనాలు కొనుగోలు చేయాలని ముఖ్యమంత్రి సూచించారు..ఈవి వాహనాలకు అన్ని ప్రాంతాల్లో ఈవి ఛార్జింగ్ స్టేషన్లు ఏర్పాటు చేయడం జరిగింది..కంపెనీ దారులు ప్రభుత్వ ఉద్యోగులకు 10-20 శాతం వారు డిస్కౌంట్ ఇస్తారు.. మహేంద్ర ఎలెక్ట్రిక్స్, ఆథర్ ఎనర్జీ, గ్రావిటన్ మోటార్స్,ఓలా తో పాలు పలు కంపెనీలు ముందుకు వస్తున్నాయి..క్యూర్ ఏరియా లో ఎలక్ట్రిక్ర బస్సులు నడుస్తున్నాయి..



# కొత్త నేతలను వెతికే పనిలో కాంగ్రెస్

తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం పగ్గాలు చేపట్టిన తర్వాత నుంచి వరుసగా సాధిస్తున్న రాజకీయ విజయాలు, పాలనాపరమైన సంస్కరలపై కాంగ్రెస్ అధిష్ఠానం ప్రత్యేక దృష్టి పెట్టింది. రాష్ట్రంలో ప్రభుత్వం ఏర్పడిన తర్వాత జరిగిన అసెంబ్లీ ఉపఎన్నికలు, గ్రామ పంచాయతీ, మున్సిపల్ ఎన్నికల్లో పార్టీ ఘన విజయం సాధించడం పట్ల ఏఐసీసీ అగ్రనాయకత్వం హర్షం వ్యక్తం చేసింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని మంత్రుల బృందం గురువారం ఢిల్లీలో పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధీ, కేసీ వేణుగోపాల్‌తో భేటీ అయ్యారు. రాష్ట్రంలో చేపట్టబోయే భవిష్యత్ కార్యాచరణపై సుదీర్ఘంగా చర్చించారు. ఈ సందర్భంగావచ్చే అసెంబ్లీ ఎన్నికలపై కూడా ఫోకస్ పెట్టినట్టు స్పష్టం చేసింది. పదివేల కంటే ఎక్కువ ఓట్ల తేడాతో ఓడిపోయిన వారిని ఇన్‌ఛార్జ్ బాధ్యతల నుంచి తప్పించాలని ఆదేశించారు. తెలంగాణలో గత రెండేళ్లలో పార్టీ సాధిస్తున్న పురోగతిని సమీక్షించడానికి ముఖ్యమంత్రి, మంత్రులు, పీసీసీ అధ్యక్షుడిని ఢిల్లీకి పిలిపించిన అధిష్ఠానం, దాదాపు రెండు గంటలపాటు లోతైన చర్చలు జరిపింది. జూబ్లీహిల్స్ ఉపఎన్నిక మొదలు కొని ఇటీవల ముగిసిన స్థానిక సంస్థల ఎన్నికల వరకు కాంగ్రెస్ సాధించిన ఫలితాల పట్ల మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధీ సంతృప్తి వ్యక్తం చేశారు. రాష్ట్రంలో సుమారు 80 శాతం మంది ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధిని ఆస్వాదిస్తున్నారని, మున్సిపల్ ఎన్నికల ఫలితాలే దానికి నిదర్శనమని ఖర్గే కొనియాడారు. ఇప్పటి వరకు అన్ని సానుకూలంగా సాగాయని, భవిష్యత్‌లో కూడా ఇదే పట్టుదలతో మంచి ఫలితాలు సాధించాలని నాయకత్వానికి సూచించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమక్షంలోనే మంత్రులు తమ శాఖల పనితీరును, అమలు చేస్తున్న కీలక పథకాలను అధిష్ఠానానికి వివరించారు. సమ్మక్క సారలమ్మ జాతరను ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా, విజయవంతంగా నిర్వహించిన తీరును మంత్రి సీతక్క వివరించారు. రాష్ట్రంలో ధాన్యం కొనుగోలు ప్రక్రియ, వరి ఉత్పత్తిలో తెలంగాణ అగ్రస్థానంలో ఉందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి నివేదిక ఇచ్చారు. పేదలకు ఇళ్ల నిర్మాణం, భూభారతి కార్యక్రమం ద్వారా చేపట్టిన భూసర్వే వివరాలను మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి పేర్కొన్నారు. రాష్ట్రంలో పామాయిల్ తోటల పెంపకం, దాని వల్ల రైతులకు కలిగే ప్రయోజనాలను మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వివరించారు. గిగ్ వర్కర్స్ కోసం ప్రభుత్వం తీసుకురాబోతున్న కొత్త విధానం గురించి మంత్రి వివేక్ వివరించగా, ఈ చట్టాన్ని వీలైనంత త్వరగా తీసుకురావాలని రాహుల్ సూచించారు. తెలంగాణ సంస్కృతికి ప్రతిబింబమైన సమ్మక్క- సారలమ్మ జాతర నిర్వహణపై రాహుల్ గాంధీ ప్రత్యేక ఆసక్తి కనబరిచారు. ఈ జాతర చరిత్ర, ప్రభుత్వం అక్కడ చేపట్టిన కొత్త నిర్మాణాల గురించి తెలుసుకున్న ఆయన, సమ్మక్క-సారలమ్మపై జాతీయ స్థాయిలో గుర్తింపు వచ్చేలా ఒక సినిమా తీస్తే బాగుంటుందని సలహా ఇచ్చారు. జాత విజయవంతం కావడంపై అభినందిస్తూ తనను కూడా ఆహ్వానించి ఉంటే వచ్చే వాళ్లమని అన్నారు. పాలనతో పాటు పార్టీ అంతర్గత వ్యవహారాలపై కూడా ఢిల్లీ వేదికగా చర్చ జరిగింది. ఇటీవల ప్రభుత్వం, ముఖ్యమంత్రిపై విమర్శలు చేసిన కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అంశంపై అధిష్ఠానం ఆరా తీసింది. త్వరలోనే ఆయనను ఢిల్లీకి పిలిపించి మాట్లాడతామని అగ్రనేతలు అన్నట్టు తెలుస్తోంది. అలాగే రాజ్యసభ ఎన్నికల అంశంపై మరో రెండు రోజుల్లో ముఖ్యమంత్రి, పీసీసీ చీఫ్‌తో విడిగా చర్చించనున్నారు. పార్టీని బలోపేతం చేసే క్రమంలో గత అసెంబ్లీ ఎన్నికల్లో పదివేల కంటే ఎక్కువ ఓట్ల తేడాతో ఓడిపోయిన నియోజకవర్గాల్లో ఇన్‌ఛార్జులను మార్చాలని హైకమాండ్ ఆదేశించింది. మరోవైపు కరీంనగర్ కార్పొరేషన్ ఫలితాల విషయంలో మాత్రం అసంతృప్తి వ్యక్తం చేసింది. ఆ స్థానాన్ని ఎందుకు సీరియస్‌గా తీసుకోలేదని రాహుల్ గాంధీ, కేసీ వేణుగోపాల్ ప్రశ్నించగా, మంత్రులు పొన్నం ప్రభాకర్, శ్రీధర్ బాబు ఇచ్చిన వివరణ పట్ల వారు పూర్తి స్థాయిలో సంతృప్తి చెందలేదని తెలుస్తోంది. రాష్ట్ర మంత్రివర్గమంతా ఢిల్లీ పర్యటనకు వెళ్లడంపై బీఆర్ఎస్ చేస్తున్న విమర్శలను మంత్రి పొన్నం ప్రభాకర్ తీవ్రంగా ఖండించారు. ఫామ్‌హౌస్ నుంచి పాలన చేయడం తప్పని, జాతీయ పార్టీ నాయకత్వానికి కలవడం ఎలా తప్పు అవుతుందని ఆయన ప్రశ్నించారు.

## ఆధార్ కార్డు కాదు.. ఇకపై ఇది ఉంటేనే మహిళలకు ఫ్రీ బస్సు..!

మహాలక్ష్మి పథకం ద్వారా ఉచిత బస్సు ప్రయాణం చేస్తున్న మహిళల కోసం ఆర్టీసీ కొత్త విధానానికి శ్రీకారం చుట్టింది. అర్హులకే ప్రయోజనం అందేలా గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో స్మార్ట్ కార్డులు జారీ చేయాలని అధికారులు ప్రణాళిక సిద్ధం చేస్తున్నారు. ఫేక్ ఆధార్ కార్డులతో ప్రయాణాలు, ఇతర రాష్ట్రాల మహిళల వినియోగాన్ని అడ్డుకునేందుకే ఈ చర్యలు చేపడుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న మహాలక్ష్మి పథకానికి నగరంలో విశేష స్పందన లభిస్తోంది. ప్రస్తుతం గ్రేటర్ పరిధిలో సుమారు 3,200 బస్సులు నడుస్తుండగా, అందులో దాదాపు 2 వేల ఆర్డినరీ, మెట్రో ఎక్స్‌ప్రెస్ సర్వీసులు ఉన్నాయి. రోజుకు సుమారు 5 లక్షల మంది ప్రయాణికుల్లో దాదాపు 2 లక్షల మంది మహిళలు ఉచిత ప్రయాణం చేస్తున్నారు. ఆక్యుపెన్సీ రేషియో కూడా 90 శాతానికి చేరింది.అయితే, ఇటీవల ఫేక్ ఆధార్ కార్డులతో ప్రయాణాలు జరుగుతున్నట్టు అధికారులు గుర్తించారు. సుమారు 25 నుంచి 30 వేల వరకు అనుమానాస్పద ప్రయాణాలు ఉన్నట్లు అంచనా వేస్తున్నారు. దీనివల్ల ప్రభుత్వానికి ఆర్థిక భారం పెరుగుతున్న నేపథ్యంలో స్మార్ట్ కార్డు విధానాన్ని అమలు చేయాలని నిర్ణయించారు. స్మార్ట్ కార్డులను చిప్ ఆధారిత టెక్నాలజీతో రూపొందించనున్నారు. కార్డులో లబ్ధిదారుల పేరు, చిరునామా, ప్రత్యేక ఐడీ నంబర్ వంటి వివరాలు నమోదు చేస్తారు. ప్రస్తుతం ఆధార్ కార్డు చూపిస్తే టికెట్ జారీ చేస్తున్న కండక్టర్లు, కొత్త విధానంలో స్మార్ట్ కార్డును టికెట్ ఇష్యూయింగ్ మెషీన్‌తో స్వైప్ చేస్తారు. వెంటనే టికెట్ జనరేట్ అవుతుంది. దీంతో ప్రయాణ ధృవీకరణ మరింత పారదర్శకంగా ఉంటుంది. ఆధార్ కార్డులను ప్రతిసారి వెంట తీసుకెళ్లాల్సిన ఇబ్బంది తగ్గడంతో పాటు, అర్హులైన మహిళలకు సౌకర్యవంతమైన విధానం అమల్లోకి రానుంది. స్మార్ట్ కార్డు జారీ విధానం, రిజిస్ట్రేషన్ ప్రక్రియపై త్వరలో స్పష్టత ఇవ్వనున్నట్లు అధికారులు తెలిపారు. మహాలక్ష్మి పథకాన్ని మరింత సమర్థంగా అమలు చేసేందుకు ఈ చర్యలు కీలకంగా మారనున్నాయి.



# బాలికలకు శాపం.. ముందస్తు రుతుక్రమం

ముందుతరం వారితో పోలిస్తే ఐదేళ్ల వ్యత్యాసం వాతావరణంలో మార్పులు, పోషకాహార లేమి తో చిన్న వయస్సులో రుతుక్రమం ఆడపిల్ల జీవితంలో 'రుతుక్రమం (రజస్వల)' కీలకమైన ఘట్టం. శారీర కంగా, మానసికంగా పలుమార్పులు చోటుచేసుకునే సహజ సందర్భం. హార్మోన్ల స్థాయిల్లో హెచ్చుతగ్గు లవల్ల కలిగే ఈ ప్రక్రియ, సాధారణంగా 13 15 ఏళ్ల వయస్సుమధ్యలో చోటుచేసుకుంటుంది. యవ్వనం లోకి అడుగిడుతున్న ఆడపిల్లలో రుతుక్రమం మొదలవుతుంది. ఈస్ట్రొజన్, ప్రొజెస్టెరాన్ హార్మోన్ల మార్పుల వల్ల అండాశయంనుంచి అండం విడుదలకావడంతో ఈ ప్రక్రియ ఆరంభమవుతుంది. ఇది స్త్రీ పునరుత్పత్తి ఆరోగ్యానికి, శారీరక ఎదుగుదలకు, గర్భధారణ సామర్థ్యానికి సంకేతంలా నిలుస్తుంది. కానీ, వాతావరణంలో మార్పులు, పోషకాహార లేమి తదితర కారణాల వల్ల చిన్న వయస్సులోనే రుతుక్రమం గురవుతున్న బాలికల సంఖ్య ఎక్కువగా ఉంటోంది. దీంతో పిల్లలతోపాటు తల్లిదండ్రులు మానసిక క్షభకు గురవుతున్నారు. ఎదిగీఎదగని వయస్సు, ఆడుతూపాడుతూ గడిపే కాలం, ప్రాథమిక తరగతి చదువుతున్న క్రమంలో రుతుక్రమం కావడం జరుగుతుంది. కొంతమందిలో పన్నెండేళ్ల వయస్సు దాటినప్పటికీ రుతుక్రమం కోసం ఎదురుచూస్తుంటారు. గతంలో పదహారేళ్ల వయస్సులో రుతుక్రమం అయ్యేది. తర్వాత కాలంలో చాలా మంది అమ్మాయిలు 12 15 ఏళ్ల వయస్సులో రుతుక్రమం జరుగుతుండేది. ప్రస్తుత కాలంలో బాలికలు తమ మొదటి పీరియడ్‌ను చాలా ముందుగానే పొందుతున్నారు. ముందుతరం వారితో పోలిస్తే ఐదేళ్ల వ్యత్యాసముంటోంది. సాధారణంగా బాల్యం చివరి దశలో ప్రారంభమయ్యే ప్రక్రియ ఇది. యుక్త వయస్సు రావడానికి ముందు హైపోథలమస్, పిట్యూటరీ, అండాశయాలు పరిపక్వ స్థితికి చేరుకుంటాయి. పదేళ్ల వయస్సులో మొదలైన ప్రక్రియ రెండు మూడేళ్లు కొనసాగి అప్పుడు రుతుక్రమంకు దారితీసేది. ప్రస్తుతం ఇందుకు భిన్నంగా పదేళ్ల కన్నా తక్కువ వయస్సులో రుతుక్రమం రావడం అసాధారణ సందర్భంగానే వైద్యులు పేర్కొంటున్నారు.చిన్న వయస్సులో రుతుక్రమం రావడానికి దారితీస్తున్న పరిస్థితులపై ప్రపంచవ్యాప్తంగా పలు పరిశోధనలు జరుగుతున్నాయి. ఆర్థిక నేపథ్యం నుంచి ప్రతి అంశం (అంటే 9..11 ఏళ్ల వయస్సు) రుతుక్రమం (ఎర్లియర్లీ మెచ్యూర్) చోటుచేసుకుంటోంది. ఆహారపు అలవాట్లు మారడం, అల్ట్రాప్రాసెస్డ్ ఫుడ్ అధికంగా తీసుకోవడం, శారీరక వ్యాయామం లేకపోవడం, తీసుకునే ఆహారంలో ఐరన్ లోపించడం, బాడీ మాస్ ఇండెక్స్(బిఎంఐ) అనూహ్యంగా పెరిగి హార్మోన్ల సమతుల్యత దెబ్బతినడంతో చిన్నవయస్సులోనే రుతుక్రమం చోటుచేసుకుంటోంది. హోమ్ అప్లయెన్సెస్ ఊహతెలియని వయస్సులో పిరియడ్ సైకిల్ ప్రారంభం కావడంతో తల్లిదండ్రులు భయాందోళనలకు గురవుతున్నారు. చిన్నారులకు అవగాహన కల్పించినా ఏమేరకు నెట్టుకురాగలు గుతారన్న ప్రశ్నలు తలెత్తుతున్నాయి. వాస్తవానికి, రుతుక్రమం యవ్వనానికి చేరువవుతోన్న అమ్మాయిల్లో శారీరకంగా, మానసికంగా పలు మార్పులు రావడం సహజం. హార్మోన్ల స్థాయిలో హెచ్చుతగ్గులవల్ల వచ్చే ఈ మార్పులు టీనేజీ దశలో ప్రవేశించి అమ్మాయిలకు అసౌకర్యం, ఇబ్బందిని కలుగజేస్తున్నాయి. పైగా ఆరోగ్య సమస్యలు తలెత్తే ప్రమాదముంది. ముఖ్యంగా మెటబాలిక్ సిండ్రోమ్, టైప్2 మధుమేహం, హైపర్ టెన్షన్ వంటి సమస్యలు వచ్చే అవకాశముంది. రుతుక్రమం అయిన తొలి ఐదారేళ్ల వరకు నాణ్యమైన అండాలు ఉత్పత్తి అయినప్పటికీ, చివరి పదేళ్లలో అండాల ఉత్పత్తిలో నాణ్యత తగ్గడం, ఆలస్యంగా వివాహం చేసుకోవడం వల్ల సంతానోత్పత్తి తగ్గుతుందని వైద్యులు హెచ్చరిస్తున్నారు. ప్రతి బాలిక తన జీవితకాలంలో ఒక నిర్దిష్ట వయస్సులో వారిని ప్రభావితం చేస్తున్నట్లు గుర్తించారు. కొంతమంది బాలికలు ఐదేళ్ల వయస్సులోనే రుతుక్రమంకు గురవుతున్నట్లు తేలింది. ఇందుకు ఆర్థిక అంశాలు మాత్రమే కాకుండా శారీరక అంశాలు, వాతావరణ పరిస్థితులు, పుట్టిన శిశువు తీసుకునే మందులు ప్రభావితం చేస్తున్నట్లు తేల్చారు. యాంటీబయోటిక్స్ ఒక కారణంగా దక్షిణ కొరియాలో జరిగిన ఓ అధ్యయనం తెలియజేస్తోంది. రెండు లక్షలమంది ఆడపిల్లలపై జరిపిన ఈ అధ్యయనం.. పుట్టిన పిల్లల దగ్గర్నుంచీ తొమ్మిదేళ్ల వయస్సు వరకూ గమనించారు. పుట్టిన తొలి మూడు నెలల్లో యాంటీబయోటిక్స్ తీసుకున్న ఆడశిశువుల్లో 22% మంది ఎనిమిదేళ్లకంటే ముందుగానే రుతుక్రమం అవుతున్నట్లు గుర్తించారు. ఈ పరిస్థితిని సిపిపి (సెంట్రల్ ప్రికాషియస్ ప్యుబర్టీ) అంటారు. పుట్టిన తొలి రెండు వారాల్లో యాంటీ బయోటిక్స్ ఇస్తే ఈ సమస్య తీవ్రంగా ఉంటుందంటున్నారు. శరీరంలోకి చేరిన యాంటీ బయోటిక్స్ ఆడపిల్లల హార్మోన్ల వ్యవస్థని అదుపు తప్పేలా చేయడం వల్లనే త్వరగా రుతుక్రమం అవుతుందని ఈ అధ్యయనం తెలియజేస్తున్నది. అధిక బరువు, ఊబకాయం, శారీరక శ్రమ తక్కువగా ఉండడం కారణమవుతున్నాయి. మొబైల్, టివిలను ఎక్కువ సమయం వీక్షించే బాలికల్లో యుక్తవయస్సు త్వరగా ప్రారంభమవుతుందని, ఇవి తమ మొదటి పీరియడ్స్‌ను ప్రేరేపిస్తుందని వివరించారు.

Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-5-565, Bhagya Lakshmi Towers, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.G
Owned by Makam Gangadhar and Printed at Ratna Graphics, H.No. 2-3-703/7, Thirumala Nagar Colony, Opp: Amberpet Police Line, Hyderabad - 500 013T.G.
H.No. 11-5-565, Bhagya Lakshmi Towers, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.G. Editor & Managing Director: Makam Gangadhar +919393446188, RNI No. TGTEL/2025/A0121.